ఆదివారం
అనుబంధం

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

25.1.2026

# ఔరా! అగ్గిపెట్టెలో
# ఇమిడిన చీర



సూర్య
www.suryaa.com
25.1.2026
ఆదివారం అనుబంధం

# చైర్మన్‌తో ముఖాముఖి

**ఈ మధ్య కాలంలో ప్రభుత్వ అధికారులపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేస్తుండటం పరిపాటిగా మారి పోయింది. ఏసీ రూముల్లో కూర్చుని నిర్ణయాలు తీసుకుంటారా.. క్షేత్ర స్థాయి-ఎలో ఇబ్బందుల గురించి ఎలా తెలుస్తుంది అంటూ నిలదీసిన ట్టు వార్తలు చదివాను. . ఇంతకీ కోర్టు ఇంత సీరియస్ అయ్యిందో తెలియజేయగలరా? సార్**

**-వి.రామకృష్ణ, విజయవాడ**

అవును రామకృష్ణగారూ మీరన్నట్టు భుత్వ అధికారులపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేస్తుండటం పరిపాటిగా మారిందన్నది వాస్తవం. తాజాగా వ్యాఖ్యలపై ఓసారి పరికిస్తే... చేపలు, మాంసం దుకాణాలకు ఈ-వేలం వేయడంపై విజయవాడ మున్సిపల్ అధికారులపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారుల తీరుపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. చేపలు, మాంసం దుకాణాలకు ఈ-వేలం నిర్వహిస్తే.. కంప్యూటర్ పరిజ్ఞానం లేని చిన్న చిన్న వ్యాపారులు ఈ-వేలంలో ఎలా పాల్గొంటారు, పేపర్లను ఎలా అప్‌లోడ్ చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఈ-వేలం విధానాన్ని అనుసరించడంపై తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ-వేలం ప్రక్రియలో క్షేత్ర స్థాయి సమస్యలను పరిగణనలోకి తీసుకోకుండా.. ఏసీ రూముల్లో కూర్చుని అధికారులు నిర్ణయాలు తీసుకుంటున్నారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాకుండా, ఈ-వేలం టెండర్ గురించి తెలుగు పేపర్లలో కూడా ఇంగ్లీషులో ప్రకటనలు ఇవ్వడంపై హైకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. చిరు వ్యాపారులకు సంబంధించిన ఇలాంటి వ్యవహారాల్లో బహిరంగ వేలం నిర్వహించడమే ఉత్తమమని కోర్టు అభిప్రాయపడింది.విజయవాడలోని మహంతి మార్కెట్‌లో మాంసం, చేపల దుకాణాల కేటాయింపు కోసం జనవరి 6న అధికారులు జారీ చేసిన నోటిఫికేషన్‌ని.. తర్వాతి విచారణ పూర్తి అయ్యే వరకు సస్పెండ్ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని విజయవాడ కార్పొరేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. తర్వాతి విచారణను మార్చి 3కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.

విజయవాడ మహంతి మార్కెట్‌లో దుకాణాల కేటాయింపుకు సంబంధించి ఈ-వేలం నోటిఫికేషన్ ఇవ్వడాన్ని సవాలు చేస్తూ స్థానిక చేపల వ్యాపారి హరిమాణిక్యం శంకరరావు అనే వ్యక్తి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. అధికారులు ఈ-వేలం ప్రక్రియ నిర్వహిస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల తమకు వేలంలో పాల్గొనే అవకాశం లేకుండా పోయిందని కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన కోర్టు.. అధికారుల తీరును తీవ్రంగా తప్పు పట్టింది.

**అంతర్జాతీయంగా ఉద్రిక్తతల నేపథ్యంలో భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీగా కుదేలవుతున్నాయన్నవార్తలు ఆందోళన కలిగించే అంశమే. ఈ విషయంపై మీరు ఎలా స్పందించగలరో చెప్పండి.**

**– కే. లలిత, హైదరాబాద్**

అవును లలితగారూ మీలాంటి ఇన్వెస్టర్లు ఆందోళన చెందటం సహజమే. తాజా పరిస్థితులు పరిశీలిస్తే... గతేడాది దాదాపు ఫ్లాట్‌గానే ముగియగా.. ఈ ఏడాది అంతకుమించి పతనం అవుతున్నాయి. విదేశీ పెట్టుబడిదారులు పెద్ద మొత్తంలో తమ పెట్టుబడుల్ని ఉపసంహరించుకుంటుండగా.. స్టాక్ మార్కెట్లు కుదేలవుతున్నాయి. దీంతో ఇన్వెస్టర్ల సంపద భారీగా ఆవిరైపోతోంది. ఇక్కడ మార్కెట్ల పతనం నేపథ్యంలో స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఎక్కువ పడిపోతోంది. బెంచ్‌మార్క్ ఇండెక్స్‌తో పోలిస్తే బీఎస్ఈ స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఈ నెలలో ఏకంగా 9 శాతం పడిపోయింది. ఇక్కడ సెన్సెక్స్ 4 శాతం వరకు తగ్గింది. సాధారణంగా స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో ఇన్వెస్టర్లు ఎక్కువగా ఇన్వెస్ట్ చేస్తుంటారన్న సంగతి తెలిసిందే. దానికి తగ్గట్లుగానే ఇక్కడ ఎక్కువ రిస్క్ కూడా ఉంటుంది. ఈ క్రమంలోనే 2026 జనవరిలో స్మాల్ క్యాప్ ఇండెక్స్ భారీ పతనంతో.. ఇన్వెస్టర్ల సంపద ఈ కేటగిరీలోనే ఏకంగా రూ. 5.6 లక్షల కోట్లు ఆవిరైపోయింది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువనే మదుపరుల సంపదగా పరిగణిస్తుంటారు. బీఎస్ఈ స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లో 1300 వరకు కంపెనీలు ఉండగా.. వీటిల్లో దాదాపు 400కుపైగా స్టాక్స్ జనవరిలోనే 10 శాతం లేదా అంతకుమించి పతనం అయ్యాయి. మొత్తంగా 1050 వరకు స్టాక్స్.. నెగెటివ్ రిటర్న్స్ నమోదు చేశాయి. క్యాపిటల్‌లైన్ డేటా ప్రకారం.. 483 స్మాల్ క్యాప్ స్టాక్స్ 10 శాతానికిమించి పడిపోయాయి. వీటిల్లో అత్యధికంగా బాలూ ఫోర్జ్ స్టాక్ 34 శాతం పతనమైంది. డిసెంబర్ చివరి నాటికి ఈ స్టాక్ ధర రూ. 604.45 వద్ద ముగియగా ఇప్పుడు అది రూ. 397.9 వద్ద ఉంది. ఇంకా కిరి ఇండస్ట్రీస్, సిస్టమేటిక్స్ గ్రూప్, వోత్ ఇన్వెస్ట్‌మెంట్ షేర్లు 33 శాతం చొప్పున పడిపోయాయి. సుదర్శన్ కోలరెంట్స్ స్టాక్ 31 శాతం తగ్గింది. ఇప్పటికే 52 వారాల కనిష్ఠ స్థాయిని తాకిన టాటా గ్రూప్ స్టాక్ తేజస్ నెట్‌వర్క్స్ లిమిటెడ్.. ఈ ఏడాదిలో ఇప్పటికే 28 శాతం కుదేలైంది. దీంతో వరెస్ట్ పెర్ఫామింగ్ స్టాక్స్‌లో ఒకటిగా నిలిచింది.గాడ్‌ఫ్రే ఫిలిప్స్ షేరు జనవరిలో 25 శాతం పతనమైంది. న్యూజెన్ సాఫ్ట్‌వేర్ షేర్లు 23 శాతం కుప్పకూలాయి. ఇంకా 20 శాతానికి మించి పడిపోయిన వాటిల్లో ల్యాండ్‌మార్క్ కార్స్, దీప్ ఇండస్ట్రీస్, ఖైతాన్ కెమికల్, రాఘవ్ ప్రొడక్ట్, సఫైర్ ఫుడ్స్, క్విక్ హీల్ టెక్, ఇండియన్ మెటల్స్, నెక్టార్ లైఫ్ సైన్సెస్, సాయి సిల్క్స్, సిగాచి ఇండస్ట్రీస్, కోహాన్స్ లైఫ్, అల్లెడ్ బ్లెండర్స్ వంటివి ఉన్నాయి. టాటా గ్రూప్ నుంచి టీఆర్ఎఫ్ లిమిటెడ్, ఓరియెంట్ హోటల్స్ వంటివి కూడా 10 శాతానికిపైగా పతనం అయ్యాయని గమనించాలి.



**నూకారపు సూర్య ప్రకాశరావు**
**చైర్మన్, సూర్య తెలుగుదినపత్రిక**

# విశ్వమానవుడు మన యోగి వేమన

## లెజెండ్

**డా. ముచ్చుకోట. సురేష్ బాబు, 9989988912**

సర్ధార్ పాపన్న ను గౌడ కుల ప్రతినిధిగా, కనకదాసు ని కురుబ కుల ప్రతినిధిగా, వడ్డే ఓబన్న ను వడ్డె కుల ప్రతినిధిగా, శ్రీ కృష్ణదేవరాయలు ని బలిజ కుల ప్రతినిధిగా, యోగి వేమన రెడ్డి కుల ప్రతినిధిగా, మహర్షి వాల్మీకి బోయ కుల ప్రతినిధిగా, వీరబ్రహ్మేందుడిని విశ్వకర్మ కుల ప్రతినిధిగా ఇలా చారిత్రక పురుషులు, యుగ పురుషులను కులాల గాటికి కట్టివేయడం ఈ మధ్యకాలంలో సంకుచిత ఆలోచనలు కలిగిన అభ్యుదయవాదులు చేస్తున్న పనికిమాలిన పని.ప్రజాకవి తాత్వికుడు తేలికైన పదాలతో అనుభవాలకు అక్షర రూపం కల్పించి, అలవోకగా ఆట వెలదులను రాసి, పండిత పామరులు మెప్పించిన కవివర్యులు యోగివేమన. లోకనీతులు సామాజిక చైతన్యంతో సమాజ మార్పుకోసం ఆరాటపడిన అచ్చమైన తెలుగు కవి. లక్ష్మమ్మ, తుంగకేశవుల దంపతులకు 1412 సంవత్సరంలో జన్మించారని చరిత్రకారులు చెప్తున్నారు. కొండవీటి రెడ్డి వంశంలో జన్మించిన వేమన సర్వ సౌభాగ్యాలను ఆడంబరాలను త్యజించి తాను తెలుసుకున్న వేదాంత రహస్యాలను జీవిత ధర్మాలను ఉత్తమ మార్గ విధానాలను ప్రజలందరికీ తెలియజేయడానికి దేశమంతా సంచరించారు. వానకు తడవని వారు, వేమన పద్యం నోటికి రానివారు ఉండరని లోకోక్తి. మూఢనమ్మకాలను సాంఘిక దురాచారాలను నిరసించిన ఆధునిక సమాజ తాత్వికుడు.అసత్య మాడరాదని మూఢత్వం తగదని, కామ, క్రోద, లోభ, మోహ, మద, మాత్సర్యాలను అదుపులో పెట్టుకోవాలని, భూతదయ అవసరమని, ధర్మమే జయము అని చాటుతూ విగ్రహారాధన నిరసిస్తూ సమాజానికి అవసరమైన విషయాలను సులభమైన రీతిలో అందరికీ అర్థమయ్యేటట్లు వర్ణించారు.ఆలుమగలు మాయ-అన్నదమ్ములు మాయ, ఎలుక తోలు తెచ్చి ఏడాది ఉతికిన నలుపు నలుపే గాని

రాళ్లు రప్పలు తెచ్చి రమ్యమౌ గుడికట్టెదరు, తల్లిదండ్రుల మీద దయలేని పుత్రుడు పుట్టనేమి వాడు గిట్టనేమి

పిండములను చేసి పితరుల తలపోసి కాకులకు పెట్టు గాడిదలరా, విప్రులెల్ల జేరి వెర్రి కూతలు కూసిసతి పతులను గూర్చి సమ్మతమున మును ముహూర్త ముంచ ముండెట్లు మోసెరా అంటూ మూఢ విశ్వాసాలను రూపుమాపడానికి అక్షరాలను ఆయుధాలుగా వాడి సమాజం మార్పు కోసం తన జీవితాన్ని ధార పోసిన త్యాగశీలి యోగి వేమన. అంటరానితనాన్ని నిరసించాడు. ప్రాపంచిక జీవితంలో ఎంత మోసం, కపటం, నాటకం, దంభం గ్రహించిన వేమన సన్యాసుల బ్రతుకులలో కూడా అవే లక్షణాలున్నాయని తెలుసుకొన్నారు. వారి మోసమును ఎలుగెత్తి ఖండించారు. వేమన పద్యాలు లోక నీతులు. సామాజిక చైతన్యం వేమన పద్యాల లక్షణం. వేమన స్పృశించని అంశం లేదు. సమాజంలోని అన్ని సమస్యలు భిన్న కోణాల్లోంచి దర్శించి ఆ దర్శన వైశిష్ట్యాన్ని వేమన తన పద్యాలలో ప్రదర్శించాడు. కుటుంబ వ్యవస్థలోని లోటు పాట్లు, మతం పేరిట జరుగుతున్న దోపిడీలు, విగ్రహారాధనను నిరసించడం, కుహనా గురువులు, దొంగ సన్యాసులు ఒకటేమిటి కనిపించిన ప్రతి సామాజిక అస్థవ్యస్థత మీద వేమన కలం ఝుళిపించాడుపద్యాలన్నీ ఆటవెలది ఛందంలోనే చెప్పాడు. ఎంతో లోతైన భావాన్ని కూడా సరళమైన భాషలో, చక్కటి ఉదాహరణలతో హృదయానికి హత్తుకునేలా చెప్పాడు వేమన. వేమన విగ్రహాలు ఫోటోలు బట్టలు లేకుండా దిగంబరంగా కనిపిస్తాడు. తల్లి గర్భం నుండి వచ్చేటప్పుడు బట్టలు లేవు, భూమిని విడిచి పోయేటప్పుడు కూడా ఏమీ లేకుండా పోతామని వైరాగ్యభావంతో బట్టలు కట్టుకోకుండా ఉన్నారని, మరి కొంతమంది గోచిగుడ్డ కట్టుకున్నాడని అంటారు. వేమన దిగంబరిగా సమాజంలో తిరగలేదు నాకు వైరాగ్యం ఉంది, కానీ సమాజానికి లేదు కదా అని సమాజానికి దూరంగా ఉన్నాడు. కులం మతం ప్రాంతం ఇహము పరము త్యజించిన విశ్వమానవుడు. వేమన సాహిత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు సిపి బ్రౌన్. తెలుగు భాషకు ఎనలేని సేవ చేసిన ఆంగ్లేయ అధికారి సీ. పి బ్రౌన్ మొదటి సారిగా వేమన పద్యాలను సేకరించడం మొదలుపెట్టాడు. వేమన ఎక్కడెక్కడ తిరిగాడో ఆ ప్రాంతాలన్నీ తిరుగుతూ ప్రజలను అడిగి తెలుసుకుని పద్యాలను చదివిస్తూ రాయడం మొదలు పెట్టాడు. ఆ పద్యాలన్నీ కలిపి 693 పద్యాలు మొదటిసారి సిపి బ్రౌన్ వేమన పుస్తకాన్ని వెలువరించారు. ఆ తర్వాత మరికొన్ని సేకరించి 1214 పద్యాలు మరొక పుస్తకం ప్రచురించారు. వేమన ఆశు కవి, ప్రజా కవి దేశద్రిమ్మరి. అనేక ప్రాంతాలు తిరుగుతూ తన అనుభవాలను పద్యాల రూపంలో అప్పటికప్పుడు ప్రజలకు చెప్పేవాడు. అందుకే తన రాసిన పద్యాల సంఖ్య పై గంధరగోళం ఏర్పడింది. ప్రజలు పద్యాలు విని వాటిని గుర్తుపెట్టుకునేవారు. పద్యాలు విన్న ప్రజలు వేమన మా ఊరికి వచ్చినప్పుడు ఫలానా పద్యం చెప్పాడని అలా ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెంది తెలుగు నేలంతా విస్తరించడం జరిగింది. ఈ విధంగా ఎటువంటి పుస్తకం రాయకపోయినా పద్యాలు ప్రజల నోటి ద్వారా తెలుగు నేలంత విస్తరింపబడి సజీవమైన ఏకైక కవి వేమన మాత్రమే. వేమన పద్యాలు అందరికీ అందుబాటులో ఉన్నాయంటే అది సిపి బ్రౌన్ గారి కృషి ఫలితమే. భారతదేశంలో కుల వ్యవస్థ అనేక శతాబ్దాలుగా ఉనికిలో ఉంది దాని సామాజిక, రాజకీయ, ఆర్థిక, వ్యవసాయ పర్యావరణ చరిత్రను అనేక విధాలుగా రూపొందించింది. ఆధు నిక ప్రపంచంలోని సవాళ్లను మనం ఎదుర్కొంటున్నప్పుడు, కుల విభజన నుంచి సమాజాన్ని విముక్తి చేయడం అవసరం. అంటరానితనం వంటి కొన్ని ఆచారాలు పూర్తిగా కాకపోయినా, చాలా వరకు నిర్మూలించ పడినప్పటికీ, కుల వ్యవస్థ బలహీన పడటం లేదు. కుల రహిత సమాజం అంటే కులాల ఆధారంగా వివక్ష, అసమానతలు లేని, అందరూ సమానంగా గౌరవించబడే కలిసి జీవించే ఒక సామాజిక



వ్యవస్థ కులాంతర వివాహాలు ప్రోత్సహించడం, సామాజిక సమానత్వం కోసం కృషి చేయడం వంటివి అవసరం. కుల నిర్మూలన ద్వారా సమసమాజ స్థాపన, దేశ సమైక్యతను సాధించడం. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలను ప్రోత్సహించడం ద్వారా కులాంతర భావనలను పెంచడం, సామాజిక సంస్కరణల ద్వారా కుల రహిత సమాజ నిర్మాణానికి కృషి జరుగుతోంది. కులం ఆధారంగా జరిగే వివక్ష, పీడనను నివారించడానికి, అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి, దేశ ఐక్యతను, సామాజిక సామరస్యాన్ని పెంపొందించడానికి. సంక్షిప్తంగా, కుల రహిత సమాజం అంటే కులాల ప్రస్తావన లేని, మానవత్వమే ప్రధానంగా పరిగణించబడే సమాజం కోసం చేసే నిరంతర పోరాటం చేస్తామని వేమన జయంతి సందర్భంగా ప్రతిన బూనాలి.

పాఠకుల లేఖలు




## ముఖచిత్ర కథనం

యువజనోత్సవాల పై ఈ ఆదివారం అనుబంధంలో ప్రచురించిన వ్యాసం చాలా బాగుంది. యువత స్ఫూర్తిగా వివేకానందుడి గురించి మాకు తెలియని విశేషాలు గురించి తెలియజేసిన రచయితకు ధన్యవాదాలు ఽసందర్భానుసారంగా మీ కథనాలు బాగున్నాయి. ఇదే పంథా కొనసాగించండి.

**– ఎలకల రవికుమార్, విశాఖపట్నం**
**రావు పల్లి రమేష్, విజయనగరం**
**మీసాల భారతీ, శృంగవరపు కోట**
**చిత్తరంజన్ దాస్ వెలగపూడి, విశాఖపట్నం**

## సినిమా రివ్యూలు

వారం వారం విడుదలవుతున్న సినిమాలపై మీ విశ్లేషణ బాగుంది. ధన్యవాదాలు. ఓటిటి సినిమాలపై కూడా విశ్లేషణ చేయటం హర్షణీయం.

**–కస్తూరి శివరావు, విజయవాడ**
**–చినవీరభద్రుడు కణపాక, హైదరాబాద్**

## బుడత బాగున్నాడు

చిన్నారి ప్రపంచంలా ప్రచురిత మవుతున్న బుడత పేజీలో చిన్నారులకు వుపయుక్తంగా రచయితలు రాస్తున్న కథలు బాగున్నాయి. అలాగే పజిల్స్ విజ్ఞాన వంతంగా ఉన్నాయి. తెలుగువారి శతకాలు, పద్యాలు అప్పుడప్పుడు మిస్ అవుతున్నాం. తప్పక ప్రచురించండి

**–కోరుట్ల రమాదేవి, తెనాలి**
**–మక్కామల పద్మావతి, హైదరాబాద్**

సాహిత్యం

## ప్రేమ వెన్నెల



నిరాశ చీకట్లు
తరిమి కొట్టి
వెలుగుల వికాసం
నీ హృదయం లో
నిలిపే వెన్నెల వెలుగు
ఈ ప్రేమ వెన్నెల!
ఇక్కడ స్వార్థం నిషేధం
నిస్వార్థపు స్వాగతం
చిలిపి చూపులు
కలల నేత్రాలు
వికసించే ఉదయం
ఈ ప్రేమ వెన్నెల
ప్రేమికుల జీవితాల్లో
మరో ఆశాకిరణం
ఈ ప్రేమ వెన్నెల
మనసుకు ఆహ్లాదం
మదిలో ఆనందం
ఈ ప్రేమ వెన్నెల
ప్రేమ జగతికి
ప్రతి నిత్యం శుభోదయం
ఈ ప్రేమ వెన్నెల...

**ఎల్. ప్రఫుల్ల చంద్ర**
**6300546700**

## ప్రేమో భ్రమో ఏమో !



చెలీ
నన్ను నీవెంత అలుసు చేసినా
నాకెందుకో అలుపు రావడం లేదేం !
నీవెంత పట్టించుకోకపోయినా
నా మనసుకు కష్టం రాదేం!
నీ హృదయంలో నాకు స్థానం లేకున్నా
నా గుండె నీ చుట్టూ తిరుగుతూనే
ఉందెందుకో ?

రేయింబవళ్లు నీ ఊహలే
కనులు మూసినా తెరిచినా
నీ రూపమే కానొస్తోంది ఎందుకో !
చల్లని గాలి వీస్తే నువ్వు తాకినావేమోనని
ఆకు కదిలితే నువ్వు
పిలిచావేమోనని

దూరంగా ఎవరో వెళ్తుంటే
నీవేనేమోనని ఆతృతగా వెళ్లి చూస్తే
నిరాశగా తోచినట్టు మనసుకు

ఇదంతా నీపై వల్లమాలిన ప్రేమో !భ్రమో !
మరేమో అర్థం కావడం లేదు...

ఆశ చావని నా ప్రేమ
మళ్లీ మళ్లీ అవన్నీ నిజమని
నమ్ముతోందనిపిస్తుందెందుకో

మరి
ఆ నమ్మకాన్ని నీవు వమ్ము చెస్తావో !
నీ ప్రేమను పంచి మురిపిస్తావో !
నిరీక్షిస్తున్నా !

**నాగముని.యం**
**9490856185**

# మహాభారతం - పాత్రలు

**కె.హేమచందర్ - 94400 21108**

**(గత వారం తరువాయి)**

యుయుత్సుడు : ధృతరాష్ట్రుడికి, వైశ్యమహిళకు జన్మించినవాడు. భీముడికి దుర్యోధనుడు విషాహారం ఇస్తారన్న సమాచారాన్ని అందించినవాడు. కురుక్షేత్ర యుద్ధానంతరం బతికి ఉన్న ధృతరాష్ట్రుడి సంతానం.

సూతుడు: పేరు అతిరథుడు. కర్ణుడి పెంపుడు తండ్రి. (అతిరథుడు తండ్రి సత్యకర్ముడు. దీర్ఘతముడి వల్ల బలరాజురాణి గర్భంలో కలిగిన అంగుడి తర్వాత తరానికి చెందినవాడు.)

కృపాచార్యుడు : కురు, పాండవుల గురువు. శరద్వంతుడు, అహల్య మనవడు. (జనకుడి పురోహితుడైన శతానందుడి కుమారుడు.)

ద్రుపదుడు : పృషతుడి కుమారుడు. ద్రౌపది తండ్రి. తండ్రి రాజ్యాన్ని కోల్పోయినపుడు బాల్యంలో ద్రోణుడితో కలిసి విద్యాభ్యాసం చేశాడు.

ఉగ్రాయుధుడు : పాంచాలంలో అంత:కలహాలతో పృషతుడి తండ్రిని చంపాడు. దీంతో పృషతుడు తన కుమారుడైన ద్రుపదుడిని తీసుకుని అడవులకు వెళ్లాడు. అక్కడే ద్రోణుడికి ద్రుపదుడు సహాధ్యాయి. శంతన మహారాజు మరణానంతరం, సత్యవతిని తనకు ఇవ్వాలని భీష్ముడికి ఉగ్రాయుధుడు కబురుబెట్టాడు. దీంతో ఉగ్రాయుధుడిని భీష్ముడు సంహరించి విశాల పాంచాల రాజ్యానికి పృషతుడిని రాజును చేశాడు.

కుంతీదేవి : పృథ (కుంతి), శృతదేవ, శృతసేన (శృతకీర్తి), రాజాధిదేవ, శృతశ్రవ అక్కచెల్లెళ్లు.

శృతదేవ : దంతవక్త్రుడి తల్లి

శృతసేన : కేకయుల తల్లి.. (శృతసేన భర్త ..కేకయరాజు శారదండాయని)

రాజాధిదేవ : వింద, అనువిందల తల్లి

శృతశ్రవ : శిశుపాలుడి తల్లి

శ్వేతకేతు తల్లిదండ్రులు: ఉద్దాలకుడు, కుసికసిత

అశ్వనీదేవతలు : నాసత్యుడు, దస్రుడు

పాండవుల అంశ

ధర్మరాజు : యమధర్మరాజు

భీముడు : వాయువు

అర్జునుడు : ఇంద్రుడు

నకులుడు : నాసత్యుడు

సహదేవుడు : దస్రుడు



పురోచనుడు : లక్క ఇంటి నిర్మాత

ఘటోత్కచుడు : భీముడు, హిడింబి (కమలపాలిక) తనయుడు

అంగారపర్ణుడు : గంధర్వుడు.

తపతి : సూర్యుడి కుమార్తె, సంవరణుడి భార్య

సంవరణుడు : అజామిఢుడి కుమారుడు.

విశ్వామిత్రుడు : కన్యాకుబ్జ నగర రాజు (తర్వాత కాలంలో ముని).

ఉలూపి (ఉలూచి) : నాగకన్య. ఐరావత వంశం. కౌరవ్యుడు ఆమె తండ్రి. గంగాతీరంలో అర్జునుడిని చూచి మోహించి నాగలోకం తీసుకువెళ్లింది.

ఇలావంతుడు : ఉలూచి, అర్జునుడి కుమారుడు

చిత్రాంగద : మణిపురం రాజు చిత్రవాహనుడు కుమార్తె చిత్రాంగద. యాత్రల్లో అర్జునుడు వివాహమాడిన కన్య.

బభ్రువాహనుడు : చిత్రాంగద, అర్జునుల కుమారుడు

సుభద్ర : బలరామ, శ్రీకృష్ణ సోదరి. అర్జునుడి భార్య

అభిమన్యుడు : సుభద్ర, అర్జునుల కుమారుడు

ద్రౌపది సంతానం: ధర్మరాజుకు ప్రతివింధ్య, భీముడుకు శ్రుతసోమ, అర్జునుడు శ్రుతకీర్తి, నకలుడుకు శతానిక, సహదేవుడికి శ్రుతసేను..

శ్వేతకి : రాజర్షి, పన్నెండేళ్లు, వందేళ్లు యజ్ఞం నిర్వహించాడు. వందేళ్ల యజ్ఞానికి శివుడి ఆజ్ఞతో దూర్వాసుడు రుత్వికుడిగా ఉన్నాడు. ఈ యాగం వల్లే అగ్నిదేవుడికి తేజస్సు తగ్గిపోయింది.

**(ఆదిపర్వం ముగిసింది. ఇక సభాపర్వం...)**

సభాపర్వంలో.. ప్రథమాశ్వాసంలో మయసభ నిర్మాణం, పాండవులను నారదుడు కలవడం, ఇంద్ర, యమ, వరుణ, కుబేర, బ్రహ్మసభలు, జరాసంధ వధ, భీముడు, అర్జునుడు, నకుల, సహదేవుల దిగ్విజయ యాత్ర, పాండవుల రాజసూయం తదితర ఘట్టాలు ఉన్నాయి. ద్వితీ–యాశ్వాసంలో శ్రీకృష్ణునికి అగ్రస్థానం, శిశుపాల వధ, మయసభలో దుర్యోధనుడి భంగపాటు, ధర్మరాజు జూదమాడి సర్వం కోల్పోవడం, కురుసభలో ద్రౌపది వస్త్రాపహరణం, ద్రౌపదికి ధృతరాష్ట్ర వరాలు, రెండోసారి ధర్మరాజు జూదం, పాండవులు ఇంద్రప్రస్థం వీడి వనవాసానికి వెళ్లడం వంటి ఘట్టాలు ఉన్నాయి. ఇంద్ర, యమ, వరుణ, కుబేర, బ్రహ్మసభల గురించి ధర్మరాజుకు నారద మహర్షి వివరిస్తారు.

**మయసభ :** ఖాండవ దహనానంతరం, తన ప్రాణాలు రక్షించినందుకు, కృష్ణుడి ఆదేశాల మేరకు అర్జునుడి కోసం దానవ విశ్వకర్మ మయుడు నిర్మించిన భవనం. గతంలో రాక్షస రాజు వృషపర్వుడి కోసం భవనం నిర్మించేందుకు భద్రపర్చిన రత్నాలతో ఈ భవనాన్ని నిర్మించాడు. వృషపర్వుడు దాచిన గదను భీముడికి, దేవదత్తమనే శంఖాన్ని అర్జునుడికి ఇచ్చాడు.

**ఇంద్రసభ :** శచీదేవితో దేవేంద్రుడు కొలువుతీరతాడు. రాజుకోసం యుద్ధంలో ప్రాణాలొదిలినవారు, కులధర్మం పాటించిన గృహస్తులు, పుణ్యాత్ములు, మహాపురుషులు దేవేంద్రుణ్ణి కొలుస్తారు. శుక్రుడు, బృహస్పతి, అగ్నిదేవుడు, చంద్రుడు, అశ్వినీదేవతలు, విశ్వదేవతలు, ధాత, మన్మథుడు, హరిశ్చంద్రుడనే రాజర్షి సభలో ఉంటారు.

**యమసభ :** అగస్త్యుడు, మతంగుడు వంటి సిద్ధమునులు, పితృదేవతలు, కాలకింకరులూ, కాలచక్రమూ, యాగాలు, దక్షిణ దిక్కులోని దేవతలు, ఉగ్రతపస్సులు, కృతవీర్య, జనమేజయ, జనక మహారాజు, బ్రహ్మదత్తుడు, వృషదశ్వుడు, శంతనుడు, భూరిదుమ్యుడు, ఇంద్రద్యుమ్నుడు, మన్మథుడు, వసురాజు, పాండురాజు రాజర్షులు ఉంటారు.

**వరుణ సభ :** నాలుగు సముద్రాలు, గంగ, యమున, నర్మద, గోదావరి, విదిశ, విపాశ, కావేరి, కృష్ణవేణి, సరస్వతి, పెన్నా, ఐరావతీ తదితర నదులు, సరస్సులు, చెరువులు, దిగుడుబావులు, కొండలు, భూమి, మొసలు, తాబేళ్లు, సింహాలు, శరభాలు, ఏనుగులతో పాటు వాసుకి, ఐరావతుడు, తక్షకుడు, కర్కోటకుడు, ధనంజయుడు తదితరనాగరాజులు, ప్రహ్లాదుడు, విరోచనుడు, బలి చక్రవర్తి, నరకాసురుడు, సుముచి, విప్రచిత్తి, కాలకంతుడు, కైటభుడు, ఘటోదరుడు, రావణుడు, విశ్వరూపుడు, విరూపాక్షుడు, వాలి తదితరులు ఉన్నారు.

**(మిగతా తరువాయి సంచికలో)**

సూర్య
www.suryaa.com
25.1.2026
ఆదివారం అనుబంధం

# బుడత



## బాలల కథ

### చిలుక బద్ధకం



చక్కని అడవిలో ఒక తల్లిచిలుక నలుగురు పిల్లల్ని కన్నది. వాటిలో అందరికన్నా చిన్నది 'చిన్ను '. వాటికి రెక్కలు వచ్చేదాకా ప్రతిరోజు తల్లి ఆహారం తెచ్చి వాటి నోటికి అందించేది. కాస్త రెక్కలు రాగానే పెద్దవి మూడు తల్లితోపాటు ఆహారం కోసం బయటికి వెళ్ళేవి. కానీ చిన్ను మాత్రం ఎక్కడికి వెళ్ళేది కాదు. తల్లి, ముగ్గురు సోదరులు తెచ్చిన ఆహారం తింటూ గూటిలోనే బద్ధకంగా పడుకునేది.

ఒకరోజు అలాగే పడుకుని ఉండగా పక్క గూటిలో ఉండే ఒక పావురం చిన్ను దగ్గరికి వచ్చింది. "ఏంటి నువ్వు ఎప్పుడూ బద్ధకంగా పడుకొని గూటిలోనే ఉంటావు. నువ్వు కూడా మీ కుటుంబ సభ్యులలాగా ఆహారం కోసం బయటకు వెళ్ళవచ్చు కదా!" అన్నది పావురం.

దానికి చిన్ను "నాకేం అవసరం? మా వాళ్ళు నాకోసం ఆహారం తెస్తున్నారు. నేను హాయిగా, వెచ్చగా గూటిలోనే బజ్జుంటాను" అంది.

"అవసరమా కాదా అన్నది కాదు ప్రశ్న. పక్షి జన్మ ఎత్తాక ఒకచోట ఉండకూడదు. బద్ధకంగా అసలే ఉండకూడదు. ఆహారం కోసము, ప్రపంచ జ్ఞానం కోసం తిరుగుతూ ఉండాలి. అంతేకాదు శరీరానికి వ్యాయామం అనేది ఉండాలి. లేకపోతే ఆరోగ్య సమస్యలే కాదు, ఇంకా ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని చెప్పింది పావురం.

" నాకేం అలాంటి సమస్యలు లేవు. నువ్వు అనవసరంగా నా జోలికి రాకు" అంది చిన్ను కాస్త గీరగా.

దాంతో పావురం ఏం మాట్లాడకుండా వెళ్ళిపోయింది.

ఒకరోజు ఎప్పటిలాగే చిన్ను తల్లి, మిగిలిన సోదరులు ఆహారం కోసం బయటికి వెళ్లారు. ఇంతలో ఆ ప్రాంతంలో కార్చిచ్చు రేగింది. చెట్లన్నీ తగలబడి పోతున్నాయి. మంటలు చిన్ను ఉన్న చెట్టు దాకా ప్రాకాయి. చుట్టూ ఉన్న పక్షులన్నీ గోలగోలగా అరుస్తూ ఉండడంతో చిన్ను బయటికి వచ్చింది. మంటల్ని చూసి దాని గుండె గుభేలుమంది. వెంటనే గూటి నుంచి బయటికి వచ్చింది.

కొమ్మ పైనుండి ఎగిరిపోదామని ప్రయత్నించింది కానీ సాధ్యం కాలేదు.ఎంత ఎగురుదామని ప్రయత్నించినా శరీరం సహకరించడం లేదు. దాంతో దానికి దిక్కు తోచక ఏడవడం మొదలు పెట్టింది. ఇంతలో ఎక్కడి నుంచి వచ్చిందో ఒక గద్ద దాన్ని తన్నుకు పోదామని ప్రయత్నించింది. దాన్ని చూసి కంగారుపడి మళ్లీ ఎగురుదామని ప్రయత్నించినా ఎగరలేకపోయింది. చిన్ను ఆ ప్రయత్నంలో కొమ్మపై నుండి కింద పడిపోయింది. కింద పొద ఉండడం వల్ల దానికి పెద్దగా దెబ్బ తగలలేదు, కానీ నొప్పి పుట్టింది. ఇంతలో పక్కగూటిలో ఉండే పావురం వచ్చి దాన్ని పట్టుకుని ఎగురుకుంటూ వెళ్లి, ఒక సురక్షితమైన ప్రదేశంలో ఉంచింది.

" చాలా కృతజ్ఞతలు మిత్రమా! నీవు లేకపోతే ఈరోజు నేను ఏమైపోయేదానినో" అంది చిన్ను.

"చూసావా నీ బద్ధకం ఫలితం. నీవు కష్టం అనుకుని ఎక్కడికి వెళ్ళకుండా, ఏ పని చేయకుండా, గూటిలోనే సుఖంగా ఉందనుకుని బద్దకించావు. ఇప్పుడు ఆపదలు వచ్చినా నీ శరీరం సహకరించలేదు. శరీరానికి సుఖాన్ని అలవాటు చేస్తే ఇలాగే ఉంటుంది. మొదటికే మోసం వస్తుంది. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకో" అంది పావురం.

"నాకు బుద్ధి వచ్చింది. ఇప్పటినుంచి నా పనులు నేను చేసుకుంటాను. శ్రమ చేయడానికి వెనుకాడను" అంది బుద్ధిగా చిన్ను.

**పల్లా వెంకట రామారావు.**
**:9949043019**

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | 5 | 6 | 3 | |
| 4 | | | | | |
| 5 | | | | | 2 |
| 6 | | | | | 3 |
| | | | | | 6 |
| | 2 | 6 | 5 | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 4 | | | | | 2 |
| | 3 | 1 | | 6 | |
| | | | | 2 | |
| | 1 | | | | |
| | 2 | | 3 | 4 | |
| 3 | | | | | 5 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | 3 | 6 | | | |
| | | | 6 | | 1 |
| | 5 | | | | 2 |
| 6 | | | | 4 | |
| 2 | | 3 | | | |
| | | | 4 | 2 | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | 2 | | 3 | | |
| | 6 | | | 5 | 4 |
| 5 | | | | | |
| | | | | | 3 |
| 6 | 5 | | | 3 | |
| | | 2 | | 1 | |

Logic puzzles

Insert the appropriate image










ఆదివారం అనుబంధం
సూర్య www.suryaa.com
25.1.2026

# దాంపత్యంలో 'క్షమాపణ'



**అహంకారం vs. అనుబంధం**

దాంపత్యంలో 'క్షమాపణ' అనేది బలహీనత కాదు. అలాగే అది ప్రతి గొడవకు తక్షణ పరిష్కార మంత్రం కూడా కాదు. నిజానికి, సారీ అనేది ఒక =వజుఖుఅతీ ూఖఅఞుఖుఇన్రవ . దెబ్బతిన్న బంధాన్ని తిరిగి కుట్టే మానసిక ప్రక్రియ. 'నేను తప్పు చేశాను' కంటే 'నీ భావాలు నాకు ముఖ్యమైనవి' అనే సందేశం చాలా శక్తివంతమైనది.

1. బలం (Strength): బంధాన్ని నిలబెట్టే నిజమైన సారీ. నిజమైన క్షమాపణలో మూడు కీలక మానసిక అంశాలు ఉంటాయి:
బాధ్యత స్వీకారం (Ownership), సానుభూతి (Empathy), మార్పుకు నిబద్ధత (Commitment to Change) ఇవి ఉన్నప్పుడు, సారీ ఒక మాటగా కాకుండా ఒక భావోద్వేగ చర్యగా మారుతుంది.

**కేస్ స్టడీ: నిజమైన పశ్చాత్తాపం – రాజేష్ & అంజలి**

ఆఫీస్ ఒత్తిడితో రాజేష్ అనవసరంగా అంజలిపై కోపం చూపించేవాడు. అంజలి మాటలకన్నా ఎక్కువగా అవమానం, నిర్లక్ష్యం గా భావించింది.

**రాజేష్ చేసిన పని:** "నా కోపం నీ వల్ల కాదు. నా ఒత్తిడిని నేను సరిగా మేనేజ్ చేయలేకపోయాను. నిన్ను బాధ పెట్టినందుకు నిజంగా బాధగా ఉంది. ఇది మళ్లీ జరగకుండా నేను చర్యలు తీసుకుంటాను." అతను కేవలం మాటలతో ఆగకుండా,పని ఒత్తిడి గురించి మాట్లాడటం, ఇంటికి వచ్చిన తర్వాత బ్రేక్ తీసుకోవడం, భావోద్వేగ నియంత్రణపై చర్చించడం అన్నింటికి సిద్ధమయ్యాడు.

**విశ్లేషణ :** అహంకారం త్యాగం...భావోద్వేగ భద్రత, "నేను తప్పు చేయను" అనే జుస్త్రశీ గోడ కూలినప్పుడు, సంబంధంలో సేఫ్టీ పెరుగుతుంది. క్షమాపణ....విశ్వాస పునర్నిర్మాణం, ఇది ఒక మాట కాదు. ఇది ుతీబర్ ణవ–జూశీంఱ. మార్పు లేకపోతే క్షమాపణ కి అర్థం ఉండదు.

**"విజయవంతమైన వివాహానికి రహస్యం ఒకటే:**
క్షమించాల్సినప్పుడు త్వరగా క్షమించండి, 'సారీ' చెప్పాల్సినప్పుడు ధైర్యంగా చెప్పండి." 2. బలహీనత (ఔఱఖుఎఅవం): పలాయన సారీ ఒ బాధ్యత నుంచి పారిపోవడం. అన్ని సారీలూ సమానమైనవి కావు. కొన్ని సారీలు బంధాన్ని రిపేర్ చేయవు. నెమ్మదిగా దెబ్బతీస్తాయి.

**కేస్ స్టడీ:** పలాయన క్షమాపణ వరుణ్ & శృతి, వరుణ్ తరచూ మాట ఇస్తాడు, మర్చిపోతాడు. శృతి బాధపడితే.."నేను బిజీగా ఉన్నాను కదా! సారీ ఇప్పుడు గొడవ ఎందుకు?"

**ఇక్కడ:** బాధ్యత లేదు,భావాల గుర్తింపు లేదు,మార్పు లేదు. విశ్లేషణః సారీ ఒక 'ఎస్కేప్ బటన్'గా మారింది. ఇది Conflict Avoidance Tool మాత్రమే. భావాల నిర్ధారణ లేకపోవడం (Invalidation) "నువ్వు ఓవర్ రియాక్ట్ అవుతున్నావు" అనే అప్రకటిత సందేశం వెళ్తుంది. నమ్మకం నాశనం పదేపదే మార్పు లేని క్షమాపణలు.. Words lose emotional currency.

"మీ ప్రవర్తన మారకపోతే,మీ క్షమాపణ నిబద్ధత కాదు... ఒక యుక్తి మాత్రమే." కీలక సందేశం. 'నేను సారీ' కంటే – 'నువ్వు నాకు ముఖ్యమైనవాడివి' దాంపత్యంలో మానసిక బలం అంటే: ఎప్పుడూ గెలవడం కాదు. తప్పు ఒప్పుకోవడాన్ని బలహీనతగా చూడకపోవడం. జుస్త్రశీ కంటే =వ–శ్రీ్ఱశీఅంఱ్‌ఱజూ ని ఎంచుకోవడం.

**నిజమైన సారీ vs పలాయన సారీ**

లక్షణం : బంధాన్ని రిపేర్ చేయడం. గొడవను ఆపడం. భాగస్వామి భావాలు

**స్వంత అసౌకర్యం మానసిక స్థితి :** సానుభూతి, పరిపక్వత, భయం, తప్పించుకోవడం చర్యలు మార్పుకు స్పష్టమైన ప్రయత్నం. మాటలకే పరిమితం ఫలితం విశ్వాసం, అనుబంధం నమ్మకం తగ్గడం.పలాయన సారీ బంధాన్ని రిపేర్ చేయదు; అది బాధ్యత నుంచి పారిపోవడానికి ఉపయోగించే మాట మాత్రమే. లిదాంపత్యంలో నిజమైన సారీ బంధాన్ని కాపాడుతుంది, అహంకారాన్ని కాదు.



. డా హిప్నో పద్మ కమలాకర్
సైకాలజిస్ట్ ॰ హిప్నో థెరపిస్ట్
హైదరాబాద్ –
9390044031

# స్టెరాయిడ్ వాడకం వల్ల సెకండరీ గ్లకోమా

భారతదేశం అంతటా వైద్యులుస్టెరాయిడ్‌ల విస్తృతమైన మరియు తరచుగా పర్యవే క్షణ లేని వాడకంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఇది సెకండరీ గ్లకోమాకు ప్రధాన ట్రిగ్గర్‌గా ఉద్భవిస్తున్నట్లు హెచ్చరిస్తున్నారు, ఇది కోలుకోలేని అంధత్వానికి దారితీసే దృష్టి-భయంకరమైన పరిస్థితి. అలెర్జీలు, చర్మ పరిస్థితులు, శ్వాసకోశ వ్యాధులు మరియు ఓవర్-ది-కౌంటర్ కంటి చుక్కలుగా కూడా సాధారణంగా ఉపయోగించే స్టెరాయిడ్‌లు దీర్ఘకాలికంగా ఉపయోగించినప్పుడు కంటి ఒత్తిడిని గణనీయంగా పెంచుతాయి, తరచుగా రోగులు ఆప్టిక్ నరాలకి దీర్ఘకాలిక నష్టం జరుగుతుంది. భారతదేశం ఇప్పటికే గ్లకోమాతో నివసిస్తున్న 1213 మిలియన్ల మందికి నిలయంగా ఉంది, ఇది ప్రపంచ భారంలో దాదాపు ఆరవ వంతు. ప్రపంచవ్యాప్తంగా, గ్లాకోమా దాదాపు 7580 మిలియన్ల మంది వ్యక్తులను ప్రభావితం చేస్తుంది, ఈ సంఖ్య 2040 నాటికి 110 మిలియన్లకు మించి పెరిగే అవకాశం ఉంది. ప్రపంచవ్యాప్తంగా కోలుకోలేని అంధత్వానికి ప్రధాన కారణం అయినప్పటికీ, భారతదేశంలో గ్లాకోమా చాలా తక్కువగా నిర్ధారణ చేయబడింది.

ముఖ్యంగా ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, దేశంలో 8590% గ్లకోమా కేసులు నిర్ధారణ చేయబడకుండానే ఉన్నాయి. ఈ వ్యాధి నిశ్శబ్దంగా ముందుకు సాగుతుంది మరియు లక్షణాలు స్పష్టంగా కనిపించే సమయానికి, కోలుకోలేని ఆప్టిక్ నరాల నష్టం తరచుగా సంభవించింది. ఆలస్యంగా నిర్ధారణ చేయడం వలన నివారించదగిన దృష్టి నష్టం, జీవన నాణ్యత తగ్గడం మరియు గణనీయమైన సామాజిక ఆర్థిక ప్రభావం ఏర్పడుతుంది.

"స్టెరాయిడ్-ప్రేరిత గ్లాకోమాలో గణనీయమైన పెరుగుదలను మేము చూస్తున్నాము, ముఖ్యంగా వైద్య పర్యవేక్షణ లేకుండా స్టెరాయిడ్ మందులు లేదా కంటి చుక్కలను ఉపయోగించే రోగులలో," అని డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్, క్లినికల్ సర్వీసెస్ హెడ్ డాక్టర్ కెకెఎస్ చక్రవర్తి అన్నారు. "దీనిని ప్రమాదకరంగా మార్చేది ఏమిటంటే, రోగులు ప్రారంభంలో లక్షణాలు లేకుండా ఉన్నట్లు భావిస్తారు, అయితే కంటి ఒత్తిడి నిశ్శబ్దంగా పెరుగుతూనే ఉంటుంది, శాశ్వత నష్టాన్ని కలిగిస్తుంది" అని ఆయన జతచేశారు.గత రెండు మూడు సంవత్సరాలుగా, వైద్యులు నిర్ధారణ చేయబడిన గ్లాకోమా కేసులలో గణనీయమైన పెరుగుదలను నివేదించారు, దీనికి కారణం వృద్ధాప్య జనాభా, మధుమేహం మరియు మయోపియా యొక్క అధిక ప్రాబల్యం, రోగనిర్ధారణ సాంకేతికతలలో పురోగతి మరియు మెరుగైన ప్రజా అవగాహన. అయితే, పెరుగుతున్న కేసుల నిష్పత్తి దీర్ఘకాలిక లేదా పర్యవేక్షణ లేని స్టెరాయిడ్ వాడకం వల్ల కలిగే ద్వితీయ గ్లాకోమాతో ముడిపడి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు – సకాలంలో స్క్రీనింగ్ మరియు వైద్య మార్గదర్శకత్వం ద్వారా గుర్తించి ముందుగానే పరిష్కరించినట్లయితే ఇది నివారించగల ప్రమాద కారకం.

గ్లాకోమా సాధారణంగా 40 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులలో నిర్ధారణ అవుతుంది, ఈ సంఘటనలు 50 మరియు 70 సంవత్సరాల మధ్య గరిష్ట స్థాయికి చేరుకుంటాయి. అయితే, వైద్యులు బాల్య మరియు ప్రారంభ-ప్రారంభ గ్లాకోమాను ఎక్కువగా గుర్తిస్తున్నారు, ముఖ్యంగా వ్యాధి యొక్క కుటుంబ చరిత్ర లేదా ద్వితీయ ట్రిగ్గర్‌లు ఉన్న వ్యక్తులలో. ప్రాథమిక ఓపెన్-యాంగిల్ గ్లాకోమా అత్యంత ప్రబలమైన రూపంగా కొనసాగుతోంది, తరువాత ప్రాథమిక కోణం-మూసివేత వ్యాధి, అయితే స్టెరాయిడ్-ప్రేరిత గ్లాకోమా మరియు సూడోఎక్స్‌ఫోలియేషన్ గ్లాకోమా కూడా క్లినికల్ ప్రాక్టీస్‌లో తరచుగా గమనించబడతాయి. చాలా మంది రోగులు పరిధీయ దృష్టి కోల్పోవడం, అద్దాలలో తరచుగా మార్పులు లేదా హాలోస్ చూడటం వంటి ప్రారంభ సంకేతాలను గుర్తించలేరు. కేంద్ర దృష్టి తరచుగా మొదట ప్రభావితం కానందున, ఇది సకాలంలో రోగ నిర్ధారణ మరియు చికిత్సను ఆలస్యం చేస్తుంది. అని డాక్టర్ చక్రవర్తి జోడించారు.

మంచి దృష్టి అంటే ఆరోగ్యకరమైన కళ్ళు, గ్లాకోమా వృద్ధులను మాత్రమే ప్రభావితం చేస్తుందని లేదా సాధారణ కంటి పీడనం వ్యాధిని నివారిస్తుందని నమ్మడం వంటి సాధారణ అపోహల గురించి వైద్యులు కూడా హెచ్చరిస్తున్నారు. మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ రుగ్మతలు, అధిక మయోపియా, దీర్ఘకాలిక



స్టెరాయిడ్ వాడకం లేదా బాల్యంలో తగిలిన గాయాలు సహా కంటి గాయం చరిత్ర ఉన్న వ్యక్తులు ఎక్కువ ప్రమాదంలో ఉన్నారు మరియు వార్షిక కంటి పరీక్ష చేయించుకోవాలి. గ్లాకోమా అవగాహన నెలలో భాగంగా, నిపుణులు సాధారణ కంటి పరీక్షలు చాలా కీలకమని నొక్కి చెప్పారు. 40 ఏళ్ల పైబడిన వ్యక్తులు ప్రతి ఒకటి నుండి రెండు సంవత్సరాలకు సమగ్ర స్క్రీనింగ్ చేయించుకోవాలి, అయితే అధిక-ప్రమాద సమూహాలకు వార్షిక మూల్యాంకనాలు అవసరం. కంటి ఒత్తిడి మరియు ఆప్టిక్ నరాల ఆరోగ్యాన్ని అంచనా వేయకుండా దృష్టి పరీక్షలు మాత్రమే సరిపోవు

నిత్యజీవితంలో మానవ సంబంధాల్లో ఆదాన ప్రధానల గురించి మాట్లాడుకుంటున్నప్పుడు వాడి ప్రకృతే అంత , లేదా వాడి నేచర్ అది, అనే మాటలు తరచూ ఉపయోగిస్తుంటాం. అసలు ఈ ప్రకృతి అనేది ఎలా వస్తుంది.ఎలా ఉంటుంది,ఎందుకు మనం దాన్ని తరచూగా వాడుతున్నాం. ఈ ప్రకృతి అనే విషయాన్ని ఆయుర్వేదంలో కూలంకషంగా వివరించారు. ఆయుర్వేదంలో ప్రకృతి వివేచన అనేది వ్యక్తి శరీరమనస్సు స్వభావాన్ని అర్థం చేసుకునే మూలసూత్రం. ఇది గర్భధారణ సమయంలో ఏర్పడి, జీవితం అంతా మారకుండా ఉంటుంది.




**ప్రకృతి అంటే ఏమిటి?**
వాత, పిత్త, కఫ అనే మూడు దోషాల నిష్పత్తి ఆధారంగా వ్యక్తి ప్రకృతి నిర్ణయించబడుతుంది. ఇది మన శరీర నిర్మాణం, జీర్ణశక్తి, మనస్తత్వం, ఏ వ్యాధులకు గురి అవ్వొచ్చు అనే అంశాలను అన్నింటినీ ప్రభావితం చేస్తుంది.

**ప్రకృతుల రకాలు :** వాత ప్రకృతి / పిత్త ప్రకృతి/ కఫ ప్రకృతి/ ద్వంద్వ ప్రకృతులు వాతపిత్త, పిత్తకఫ, వాతకఫ (త్రిదోష ప్రకృతి అరుదు)

**వాత ప్రకృతి లక్షణాలు :** శరీర లక్షణాలు: సన్నని శరీరం, తక్కువ బరువు, పొడి చర్మం, పొడి జుట్టు. చల్లదనం, అసహనం, అస్థిర ఆకలి, మలబద్ధకం,
**మానసిక లక్షణాలు:** త్వరగా నేర్చుకుంటారు, త్వరగా మరిచిపోతారు, చురుకైన ఆలోచనలు, కానీ అస్థిరత,ఆందోళన, భయం ఎక్కువ.
**సంధివాతం, నాడీవ్యాధులు :** నిద్రలేమి, లాంటి రుగ్మతలకు గురవుతారు.

**పిత్త ప్రకృతి లక్షణాలు :**
**శరీర లక్షణాలు:** మధ్యస్థ శరీర నిర్మాణం, వేడి శరీరం, అధిక చెమట, ఆకలి ఎక్కువ, దాహం ఎక్కువ, చర్మంపై మచ్చలు, మొటిమలు
**మానసిక లక్షణాలు:**తెలివి, తీక్షణ బుద్ధి,నాయకత్వ లక్షణాలు, త్వరగా కోపం.ఆమ్లపిత్తం, గ్యాస్ట్రిటిస్ చర్మ వ్యాధులు లాంటి రుగ్మతలకు గురవుతారు.

**కఫ ప్రకృతి లక్షణాలు**
**శరీర లక్షణాలు:** గట్టి, బరువైన శరీరం,మృదువైన చర్మం, ఆకలి తక్కువ, జీర్ణం మందగం, చల్లదనం ఇష్టం.
**మానసిక లక్షణాలు:**ప్రశాంత స్వభావం,సహనం, స్థిరత్వం జ్ఞాపకశక్తి బలంగా ఉంటుంది. స్థూలకాయం,షుగర్, ఆస్తమా, శ్లేష్మ రోగాలు లాంటి రుగ్మతలకు గురవుతారు.

**ద్వంద్వ ప్రకృతులు**
**వాతపిత్త:** చురుకుదనం + తీక్షణత
**పిత్తకఫ:** తెలివి + స్థిరత్వం
**వాతకఫ:** సృజనాత్మకత + మృదుత్వం

**ప్రకృతి తెలుసుకోవడం వల్ల ఉపయోగాలు :**
సరైన ఆహారం ఎంపిక, జీవనశైలి సర్దుబాటు, వ్యాధుల నివారణ
**వ్యక్తిగత ఆయుర్వేద చికిత్స :** ప్రతి ఆయుర్వేద వైద్యుడు తన దగ్గరికి వచ్చిన వ్యక్తి యొక్క ప్రకృతిని పరిశీలన చేసి విచక్షణతో వివేచనతో అతని రుగ్మతను అర్థం చేసుకొని అతను ప్రకృతిక అనుగుణంగా ఆహార విహార నియమాలను చెప్పడం అట్లాగే చికిత్సకు సంబంధించి ఆయా దోష ప్రాధాన్యతలను అనుసరించి చికిత్స ద్రవ్యాలను ఎన్నుకోవడం జరుగుతుంది అట్లా జరిగినప్పుడే ఆ వ్యక్తి యొక్క రుగ్మతకు సరిగ్గా చికిత్స చేయడం జరుగుతుంది. కాబట్టి ప్రకృతి అనేది తెలుసుకోవడం ప్రతి వైద్యునికే గాక ప్రతి వ్యక్తికి కూడా అవసరం తాను ఏ ప్రకృతి కోవలోకి వస్తున్నాడో తెలుసుకుంటే ఆ ప్రకృతికి సంబంధం చిన ఆహార విహారాలను జీవనశైలి పద్ధతులను అనుసరించి వ్యాధుల దరి చేరకుండా ఉంటారు.



డా జి మహేంద్ర కుమార్ రెడ్డి
ఆయుర్వేదిక్ ఫిజిషియన్
మహేంద్రాస్ మైండ్ అండ్ బాడీ
ఫోన్ : 9848482646

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
25.1.2026
ఆదివారం అనుబంధం

ఈ వారం కథ

# ఎవరు గొప్ప.



ఒక అడవిలో ఒక నక్క ,కొంగ నివసిస్తూ ఉండేవి .అవి రెండూ మంచి స్నేహితులుగా ఉండేవి. కానీ వక్రబుద్ధి గల నక్క బుద్ధి ఎప్పుడూ కుక్కతోక వంకర అన్నట్టు ఉండేది. మంచి మిత్రులుగా ఉంటూనే ఆకతాయి పనులు చేస్తూ ఉండేది నక్క .అవి రెండూ కలసి అడవి అంతా కలయతిరుగుతూ ఆడుతూ పాడుతూ గడిపేవి .కొంగ ఆకాశంలో ఎగురుతూ పోతుంటే నక్క భూమి మీద కొంగమార్గాన్నేపరిగెత్తుకుంటూ పోయేది. అప్పుడప్పుడూ కొంగకు మనసులో ఆనందం కలిగి ఎగురుతూ గంతులేస్తే నక్క కూడా ఊలలేస్తూ శృతికలిపి నాట్యం చేసేది . వీళ్ళ స్నేహం చూసి మిగిలిన జంతువులు ఆశ్చర్యంగాను ,కొద్దిగా ఈర్ష్యగాను కూడా చూసేవి. పక్షులు మాట బైటికి రాకుండా గుసగుసలాడుకునేవి .జంతువులు లైతే చెట్ల చాటుకు పోయి రహస్యంగా సైగల తోటి మాట్లాడుకునేవి. ఇవేమీలెక్క చేయకుండా చాలా అన్యోన్యంగా సాగుతుండేది వాటి స్నేహం .అసలే గోతి కాడ గుంట నక్క సామెతను సార్థకం చేసుకునే నక్క జాతికి చెందిన దాని మనసులో కొన్నాళ్ళకి ఒక విషపు కోరిక జనించింది. ఒకరోజు నక్క, కొంగ ఒక చోట కూర్చుని మాట్లాడుకుంటున్నాయి. ఆ సమయంలో ఉన్నట్టుండివాటి మధ్యన తమలో ఎవరు గొప్ప అనే చర్చ వచ్చింది. నక్క నేనే గొప్ప అంది.కాదు నేనే గొప్ప అంది కొంగ.

కాదు కాదు నేను గొప్ప అని నక్క అంటే

కాదు నేనే గొప్ప అంది కొంగ

ఏమీ కాదు నేనే గొప్ప అంది నక్క .

అయితే సరే.... నువ్వెలా గొప్ప దానివో చెప్పమంది కొంగ

నేను భూమ్మీద వేగంగా పరిగెత్తగలను .అందంగా పాడగలను. తోకను ఎండ్రకాయ గుంటలో పెట్టి ఎండ్రకాయల్ని బైటికి రప్పించి అవి బయటకొచ్చిన తర్వాత వాటిని తినేయగలరు. ఇంకా ఎత్తులు జిత్తులు అనేకం వేయగలను. ఇంతకన్నా నువ్వేం గొప్ప పనులు చేయగలవో చెప్పమందినక్క నేను నీలా ఎత్తులు జిత్తులు వేయలేను కానీ నీలా సమాజానికి హాని మాత్రం కలిగించలేను. నేను ఎవరికీ హాని కలిగించకుండా ప్రశాంతంగా నిశ్శబ్దంగా నా పని నేను చేసుకో పోతాను.నా కుటుంబం కోసం, నా పిల్లల బాగు కోసం ప్రతిక్షణం కష్టపడతాను. లోకంలో పెద్దపెద్ద గొప్ప వాళ్ళు కుటుంబం కోసం కష్టపడాలనే చెప్తారు. నేను వాళ్ళు చెప్పే సందేశాన్ని తూ చ తప్పకుండా ఆచరిస్తాను కాబట్టి నేనే గొప్ప అంటూ వివరించింది కొంగ.

అప్పుడు నక్క అందుకుంది మరి నీట్లో ఒంటి కాలు మీద నిలబడి తపస్సు చేస్తున్నట్లు నటించి చేపలనంతా తిన్నది మీ వంశం వాళ్ళే కదా.. దీనికి ఏమంటావు అంటూ నక్క చురక వేసింది.

ఆ మాటలతో కొంగకు కోపం వచ్చింది నువ్వు వేగంగా పరిగెత్తుతావా..? నీకన్నా వేగంగా పరిగెత్తే చిరుత పులి ముందర నీ వేగం ఏ పాటిదీ...... అంటూదీర్ఘం తీసింది కొంగ అంతటితో ఆగకుండా నువ్వు అందంగా పాడతావా ...నువ్వు నోరెత్తితే చంటి బిడ్డలు దడుచుకుంటారు. అదీఒక పాటే నా ....అంటూ ఎద్దేవా చేసింది కొంగ .

ఈ సంఘటనతో ఇద్దరి మధ్య చాలా సేపు మాటలు లేవు. తర్వాత కొంగే చొరవ తీసుకొని ఇక పోదాం రా.. అనేసరికి మారు మాట్లాడకుండా అనుసరించింది నక్క.అలా ఏర్పడిన మాట పట్టింపు ఆ ఇద్దరి మిత్రుల మధ్య అభిప్రాయ భేదాలకు దారితీసింది .వాటిని బయటికి కనిపించనీయకుండా రెండూఒకటే అన్నట్లు మళ్లీ కలిసిమెలిసి ఉంటున్నాయి. కానీ కుట్ర జాతికి చెందిన నక్క మనసులో మాత్రం ఎప్పుడెప్పుడు కొంగను దెబ్బతీద్దామా అన్న కోరిక పెరిగి పెద్దది కాసాగింది. ఒకరోజు నక్కకొంగ దగ్గరికి వచ్చి

కొంగ బావా కొంగ బావా నేను రేపు పార్టీ ఇస్తున్నాను దానికి నువ్వు తప్పకుండా రావాలి . అనిపిలిచింది . నక్క కుట్ర ఆలోచన తెలియనిఅమాయకపు కొంగ సరేనంది.

మరుసటి రోజు ఉదయాన్నే తలకు నీళ్లు పోసుకుని వెంట్రుకలు విరబోసుకుని టిప్ టాప్ గా తయారై నక్క ఇంటికి చేరింది కొంగ. అప్పటికే అక్కడికి చాలామంది స్నేహితులు వచ్చి ఉన్నారు. ఆ ఇల్లంతా జంతువులతో హడావిడిగా సందడి సందడిగా ఉంది. పార్టీ ప్రారంభమైంది తాగిన వాళ్లకి లేదనకుండా బ్రాందీ పోశారు. కొంగ మాత్రం తాగకుండా ఒక టేబుల్ ముందు కూర్చుని తాగి తూలుతూ నాట్యం చేసే వాళ్ళనే చూస్తూ ఉండిపోయింది చాలా సేపటి దాకా . తర్వాత భోజనాలు ప్రారంభమయ్యాయి .ఒక పెద్ద పళ్లెంలో అందరికీ మాంసం ముక్కలు వేసి వండిన కూరలాంటి పదార్థాన్ని వడ్డిస్తున్నారు. అందరూ ఆవురావు మంటూతింటున్నారు. ఆ పాత్రలో ఉన్న ఆహారాన్ని ఎలా తినాలో కొంగకు అర్థం కాలేదు ముక్కుతో గుచ్చితే మాంసం వస్తుంది గాని పాత్రలో ఉన్న కూర రావడం లేదు. కూర లేకుండా ఒట్టి మాంసం తింటే తృప్తి ఉండదు . నక్క బావ ఎందుకిలా చేశాడనేది కొంగకు అర్థం కావడం లేదు. కాసేపటికి పార్టీకొచ్చిన మిత్రులందరినీ పలకరిస్తూ కొంగ దగ్గరికి వచ్చిన నక్క ఏంటి కొంగ బావా ఏందలావున్నావ్ .మాంసం కూర తినడానికి రావడం లేదా ఇటు చూడు నేను తింటాను అని కొంగ చేతిలో ఉన్న పాత్రను తీసుకొని ఒక్కనిమిషంలో అంతా తినేసింది నక్క ఇదిగో ఇలా తినాలి అని ఖాళీ గిన్నెను కొంగ చేతుల్లో పెట్టి వెళ్లిపోయింది నక్క.

అప్పుడు అర్థమయ్యింది కొంగకు నన్ను అవమానించడానికే నక్కఈ పని చేసిందని.. కొంగ దగ్గర తను చేసిన ఈ పనితో నక్క మనసులో కొన్నాల నుండీ పెరుగుతున్న ప్రతీకార జ్వాల పూర్తిగా ఆరిపోయింది. కానీ అదేక్షణంలోఇదేప్రతీకారజ్వాలకొంగమనసులోఅంకురించింది. అంటే అక్కడ ఆరిపోయి ఇక్కడ వెలిగిందన్నమాట ! అవమాన భారంతో ఇంటికి చేరిన కొంగ మనసులో ప్రతికారేచ్ఛ అలా అలా పెరిగి పెద్దదై ఎలాగైనా నక్కకు బదులు చెప్పాలని నిర్ణయించుకుంది .కానీ ఈ విషయం బయటకు కనిపించకుండా మునుపటి స్నేహాన్ని ప్రదర్శిస్తూ వచ్చింది.

ఒకరోజు కొంగ నక్క దగ్గరికి పోయి బావా నేను రేపు పార్టీ ఇస్తున్నాను. దానికి నువ్వు తప్పకుండా రావాలిఅంది. అందుకు నక్క ఎగిరి గంతేసి తప్పకుండా వస్తాను బావా నువ్వు పార్టీ ఇస్తే నేను రాకుండా ఉంటానా అంది ఆనందంగా.

ఆ మరుసటి రోజు ఉదయాన్నే శుభ్రంగా తల స్నానం చేసి మంచి దుస్తులు ధరించి కొంగబావ ఇంటికి చేరింది నక్క బావ .అక్కడ పార్టీకి సంబంధించిన హడావిడి ఏమీ కనిపించలేదు . ఎవరూ వచ్చిన అలికిడి లేదు .అదే విషయాన్ని కొంగతో అంది నక్క .

వాళ్ళందరూ వస్తున్నారు కానీ ముందు నువ్వు తినేసేయ్ అని ఒక కూజాలో పాయసం పోసి నక్క ముందు పెట్టింది .అది చాలాచిన్న కూజా.అందులోకి నక్కమూతి దూరడం లేదు .దానిలో మూతిని గూర్చి పాయసం తాగడానికి చాలా ప్రయత్నిస్తుంది నక్క. ఎంతకీ వీలు పడటం లేదు కూజాచుట్టూ తిరుగుతుంది. మళ్ళీ మూతిని కూజా లోనికి దూర్చబోతుంది.అది దూరడం లేదు. శత విధాలా ప్రయత్నిస్తుంది నక్క. ఎంతకీ వీలుపడటం లేదు . విలవిలలాడిపోతుంది నక్క .ఎందుకంటే కూజాలోని పాయసంలో కొబ్బరి ముక్కలు, యాలకుల పొడి వేసి చేసిం దేమో ఘుమఘుమలాడిపోతుంది పాయసం. అప్పుడు కొంగ వచ్చి

ఏంది బావా చాలా సేపటి నుంచి ఇబ్బంది పడుతున్నట్టున్నావు. పాయసం తాగడానికి కూజాలో మూతి దూరడం లేదా? ఇలా ఇవ్వు అనికూజాతీసుకొని దానిలో ముక్కుపెట్టి పాయస మంతా తాగేసి

ఇదిగో పాయసాన్ని ఇలా తాగాలి అని కూజాను నక్క చేతులలో పెట్టి వెళ్ళిపోయింది కొంగ. ఆ నడకలో పంతం నెగ్గించుకున్నాను అన్న విజయ గర్వం తొనికిసలాడుతుంది . నక్క కంటే తనే తెలివి కలదన్న గర్వం కనిపిస్తోంది. నక్క మనసులో ఏదో ఏదో సంఘటన గుర్తుకొస్తుంది. చాలాసేపు ఆలోచించిన తర్వాత దాని జిత్తుల బుర్రకు తట్టింది అసలు విషయం. ఓహో ఆరోజు నేను చేసిన దానికి ఈరోజు కొంగ ఇలా ప్రతీకారం తీర్చుకున్నది అన్నమాట .. ఈ విషయం గుర్తుకు రాగానే తేలు కుట్టిన దొంగలా కిక్కురు మనకుండా మూతి మాడ్చుకుంది నక్క. ఇక చేసేదేమీ లేక అవమానభారంతో ఇల్లు చేరుకుందినక్క.

( సమాప్తం)

ఆవుల వెంకటరమణ, 9494088110

# ఏటా ఏఐలో పెరుగుతున్న భారతీయులు

కార్పొరేట్ ఏఐపెట్టుబడి గణనీయంగా పెరుగుతోంది మరియు వెనక్కి తగ్గదు, కంపెనీలు 2026లో ఈ టెక్నాలజీపై తమ వ్యయాన్ని రెట్టింపు చేయడానికి ప్రణాళిక వేస్తున్నాయి, ఇది ఆదాయంలో సుమారు 1.7%గా ఉంటుంది, ఇది 2025 నాటి పెరుగుదల కంటే రెట్టింపు కంటే ఎక్కువ. జజుూలు తమ కంపెనీల ప్రధానఏఐ నిర్ణయాధికారులుగా బాధ్యతలు స్వీకరిస్తున్నారు, మార్గదర్శక చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు ఇప్పుడు వారానికి ఎనిమిది గంటల కంటే ఎక్కువ సమయం తమ సొంతఏఐ నైపుణ్యాలను పెంచుకోవడానికి వెచ్చిస్తున్నారు మరియు తమ సంస్థలలో నైపుణ్యాల పెంపు మరియు సామర్థ్యాల నిర్మాణంలో తమ సహచరుల కంటే రెట్టింపు పెట్టుబడి పెడుతున్నారు. “భారతదేశం యొక్కూ× కథ స్థితిస్థాపకత మరియు పెరుగుతున్న ఆశయాలతో కూడుకున్నది. ూ× యొక్క సానుకూల వ్యాపార రాబడిని అందించగల సామర్థ్యం గురించి 88% మంది భారతీయ నాయకులు ఆశావాదంతో ఉన్నారని మాూ× రాడార్ చూపిస్తుంది, ఇది ప్రపంచ సగటు 82 కంటే చాలా ఎక్కువ. నిజంగా ప్రత్యేకంగా కనిపించేది ఏమిటంటే నిబద్ధత యొక్క లోతు: 97% భారతీయ సంస్థలు రాబోయే 12 నెలల్లో రాబడి కార్యరూపం దాల్చకపోయినా ూ×లో పెట్టుబడి పెట్టడం కొనసాగిస్తామని చెబుతున్నాయి, ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యధిక స్థాయిలలో ఒకటి. అదే సమయంలో, భారతదేశంలో ఏఐ నిర్ణయం తీసుకోవడం వ్యాపార నాయకత్వం కంటే సాంకేతికత ఆధారితంగా ఉంది, 72% ప్రపంచ సగటుతో పోలిస్తే కేవలం 55% సిఈఓలు ఏఐ అజెండాలను నడుపుతున్నారు. ఇంకా, భారతదేశం శ్రామిక శక్తి నైపుణ్యంపై తక్కువ పెట్టుబడి పెడుతోంది, ప్రపంచ ప్రమాణాలను 44% కంటే 36% వెనుకబడి ఉంది. బలమైన నమ్మకం మరియు స్పష్టమైన హెడ్‌రూమ్ కలయిక భారతదేశం యొక్క తదుపరి దశూ× స్వీకరణను ఏర్పాటు చేస్తుంది – ఇక్కడూ× యాజమాన్యాన్ని సిఈఓ అజెండాకు మార్చడం మరియు ప్రతిభలో పెట్టుబడిని వేగవంతం చేయడం ఆశావాదాన్ని స్థిరమైన పోటీ ప్రయోజనంగా మార్చడానికి కీలకం.”, అని దీజ+ శ, దీజ+ యొక్క




భారత నాయకుడు నిపున్ కల్రా అన్నారు“ఆర్థిక అనిశ్చితి ఉన్నప్పటికీ, ఇది ఊహిం చబడింది “వ్యయంలో పెరుగుదల వ్యాపార ప్రపంచంలోూ× ఎంత ప్రాధా న్యతను సంతరించుకుందో ప్రతిబింబిస్తుంది” అని దీజ+ యొక్క జజుూ మరియు నివేదిక సహ రచయిత క్రిస్టోఫ్ ష్వీజర్ అన్నారు. “ూ× ఇకపై ఐటి లేదా ఆవిష్కరణ బృందాలకు మాత్రమే పరిమితం కాలేదు – ఇది పై నుండి క్రిందికి వ్యూహం మరియు కార్యకలాపాలను పునర్నిర్మి స్తోంది, సిఈఓలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. దాదాపు మూడు వంతుల జజుూలు ఇప్పుడుూ×పై ప్రధాన నిర్ణయాధికారులు అని మరియు సగం మంది తమ ఉద్యోగాలు దానిపై ఆధారపడి ఉన్నాయని నమ్ముతున్నారని చెబుతున్నారు.”బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ నుండి ప్రపంచ ూ× ప్రకృతి దృశ్యం యొక్క స్థితిపై మూడవ వార్షిక అధ్యయనం యొక్క ఫలితాలలో ఇవి ఉన్నాయి. బిసిడి రాడార్ 2026:ఏఐ పెట్టుబడులు పెరిగేకొద్దీ, జజుూలు నాయకత్వం వహించాలని శీర్షికతో, ఈ నివేదిక 16 మార్కెట్లు మరియు తొమ్మిది పరిశ్రమలలో 2,360 మంది కార్యనిర్వాహకుల సర్వే ఆధారంగా రూపొందించబడింది, వీటిలో 640 మంది సిఈఓలు ఉన్నారు.

సిఈఓలలో నిజమైన ఏఐ-తిరస్కరణలు లేనప్పటికీ, సర్వే ఫలితాలు మూడు ఆర్కిటైప్‌లు ఉద్భవించాయని వెల్లడిస్తున్నాయి:

అనుచరులు (దీ15%) ఏఐయొక్క సామర్థ్యాన్ని గుర్తిస్తారు కానీ పూర్తి నమ్మకం లేకపోవడం వల్ల, కొన్ని ముందస్తు, జాగ్రత్తగా పెట్టుబడులు పెడుతున్నారు.

వ్యావహారికసత్తావాదులు (దీ70%) ఏఐ గురించి ఉత్సాహంగా మరియు నమ్మకంగా ఉన్నారు, కానీ వారు స్పష్టమైన విలువ మరియు తక్కువ ప్రమాదాన్ని చూసినప్పుడు మాత్రమే పెట్టుబడి పెడతారు.

ట్రైల్‌బ్లేజర్‌లు (దీ15%) నిర్ణయాత్మక పెట్టుబడి, వేగవంతమైన నైపుణ్యాభివృద్ధి మరియు ఏఐ ఆర్ఓఐ పై బలమైన నమ్మకం ద్వారా ఏఐ-ఆధారిత పరివర్తనను ముందుకు నడిపిస్తున్నారు.

ట్రైల్‌బ్లేజింగ్ సీఈఓల కంపెనీల ఏఐ బడ్జెట్లలో అరవై శాతం, తమ ప్రస్తుత ఉద్యోగులకు ఈ సాంకేతికతపై నైపుణ్యాలను పెంచడానికి మరియు పునఃశిక్షణ ఇవ్వడానికి కేటాయించబడుతోంది, అయితే ప్రాగ్మాటిస్ట్‌లు మరియు ఫాలోయర్‌ల విషయంలో ఇది వరుసగా 27% మరియు 24%గా ఉంది. ట్రైల్‌బ్లేజర్‌లు ఏఐ ఏజెంట్లను అనుసరించడంలో కూడా ముందున్నారు మరియు మరింత దృఢంగా ఉన్నారు. వారు తమ 2026 కార్పొరేట్ ఏఐ పెట్టుబడులలో సగానికి పైగా ఏజెంట్ల కోసం కేటాయిస్తున్నారు, మరియు ఒక వర్క్‌స్ట్రీమ్ లేదా ప్రక్రియ అంతటా ఏజెంట్లను ఎండ్-టు-ఎండ్ అమలు చేసే అవకాశం ఫాలోయర్‌ల కంటే వీరికి రెట్టింపు కంటే ఎక్కువగా ఉంది.ఏఐ పై సీఈఓల విశ్వాసం పశ్చిమ దేశాల కంటే తూర్పు దేశాలలో ఎక్కువగా ఉంది. భారతదేశం మరియు గ్రేటర్ చైనాలోని సుమారు మూడు వంతుల మంది సీఈఓలు ూ× లాభదాయకంగా ఉంటుందని విశ్వసిస్తున్నారు, అయితే యూకేలో ఇది 44%, అమెరికాలో 52% మరియు ఐరోపాలో 61%గా ఉంది. దీనికి విరుద్ధంగా, పశ్చిమ దేశాల సీఈఓలలో ఎక్కువ మంది...




# ఔరా! అగ్గిపెట్టెలో ఇమిడిన చీర

**స్త్రీలు ధరించే చీర భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా వేల సంవత్సరాల చరిత్రను కలిగివుంది. నేడు ఆధునిక పోకడలతో ఎన్ని రకాల దుస్తులు వచ్చినప్పటికీ ఎక్కువ మంది స్త్రీలు ఏదో ఒక సందర్భంలో చీరను తప్పకుండా ధరించే ఉంటారు. 'చీర' అనే పదం సంస్కృతంలోని 'శాటిక' అనే పదం నుండి ఉద్భవించినట్లు తెలుస్తుంది. దీని అర్థం 'ఒక పొడవైన వస్త్రం'. అయితే అయిదున్నర మీటర్ల చీర అగ్గిపెట్టెలో ఇమిడితే?, ఒక సూది, దబ్బనం బెజ్జంలో దూరితే? ఉంగరంలో దూరితే? ఔరా! అనక మానరు.**

బ్రిటిషువారు మనదేశాన్ని పరిపాలించిన కాలంలో మన చేనేత కళాకారులు అగ్గిపెట్టెలో ఇమిడే చీరను బహూకరించి ఆశ్చర్యపరచినట్లు మనం అనేకగాథలు విన్నాము. ఇదంతా గత చరిత్ర. అయితే వర్తమానంలో కూడా ఇప్పటికీ 2026లో సైతం అగ్గిపెట్టెలో ఇమిడే చీరలను తయారుచేసే కళాకారులు మనదేశంలో తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో ఉన్నారంటే ప్రతీ తెలుగువాడు గర్వించదగిన విషయం. ఇక్కడి చేనేత కళాకారులు అయిదున్నర మీటర్ల చీరను పెద్ద అగ్గిపెట్టె, చిన్న అగ్గిపెట్టెలో పట్టేవిధంగా నేస్తారు. అదే చీరను వుంగరంతో పాటు దబ్బనం కన్ను, పెద్ద సూది, చిన్న సూదిలో కూడా దూర్చి ఔరా! అనిపిస్తున్న సిరిసిల్ల నేత కళాకారుల నైపుణ్యం, ప్రతిభాపాటవాలను అంతర్జాతీయస్థాయిలో కొనియాడుతున్నారు.

### సిరిసిల్ల చేనేత కళాకారుల ప్రతిభ

సిరిసిల్ల చేనేత కళాకారుల ప్రతిభ వర్ణనాతీతం. సిరిసిల్లకు చెందిన నల్ల పరంధాములు ఆయన కుమారుడు నల్ల విజయ్‌కుమార్, చేనేత కుటుంబానికి చెందిన మరో కళాకారుడు యెల్ది హరిప్రసాద్ అగ్గి పెట్టెలో చీరలను తయారుచేయడమే కాక సూది, దబ్బనం కన్నులో దూరే చీర, ఉంగరంలో దూరే చీరలను తయారుచేసి ఎన్నో అద్భుతాలను సృష్టించి అంతర్జాతీయస్థాయిలో పేరొందారు. ఈ ముగ్గురిలో నల్ల పరంధాములు మరణించారు. ప్రస్తుతం సిరిసిల్ల కేంద్రంగా పరంధాములు కుమారుడు నల్ల విజయ్‌కుమార్, మరో చేనేత కళాకారుడు యెల్ది హరిప్రసాద్ తమ ప్రతిభతో చేనేత రంగంలో అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఒక అగ్గిపెట్టెలో దాగిపోయే చేనేత పట్టు చీర వెనుక, తరతరాలుగా శ్రమను నేస్తున్న నేతన్నల కథ ఉంది. వేలాది తంతువులను అల్లుతూ, ఒక అగ్గిపెట్టెలో ఒదిగే చీరను తయారు చేసే నేతన్నల ఓర్పు నిజంగా ఆశ్చర్యం కలిగిస్తుంది.

### తండ్రి బాటలో తనయులు

పరంధాములు కుమారులు విజయ్‌కుమార్, జగదీశ్ తండ్రి చూపిన బాటలోనే ముందుకు సాగుతూ అగ్గిపెట్టెలో ఇమిడే చీరలను తయారు చేస్తున్నారు. సిరిసిల్ల కేంద్రంగా నల్ల విజయ్‌కుమార్ 45 రోజులు శ్రమించి చేనేత మగ్గంపై పట్టుపోగులతో ప్యాంటు, షర్టు తయారు చేసి తన తండ్రి పరంధాములు వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నారు. విజయ్‌కుమార్ 1987 డిసెంబర్ 9న సిరిసిల్లలో జన్మించారు. కేవలం 12 గ్రాముల బరువుతో ప్యాంటు, షర్టును నేసి ఔరా అనిపించారు. అగ్గిపెట్టెలో ఇమిడే చీర, దబ్బనం, ఉంగరం, సూదిలో దూరే చీర, కుట్టులేకుండా లాల్చీ, పైజామా, అరటి నారలతో చేనేత మగ్గంపై శాలువాలను విజయ్‌కుమార్ రూపొందించారు. చేనేత మగ్గంపై జాతీయ పతాకాన్ని కుట్టులేకుండా నేశారు. బంగారు తీగలతో బ్రాస్‌లెట్ తయారు చేసి అబ్బుర పరచారు. 2012లో నుంచి విజయ్ చేనేత మగ్గంపై అనేక ప్రయోగాలు చేశారు. తామరనారతో విజయ్ చీర నేశారు. ఇందుకోసం ఆయన మూడురోజుల పాటు శ్రమించారు. ఈ చీర 5 మీటర్ల 50 సెంటీమీటర్ల పొడవు ఉండగా, కొంగు 90 సెం.మీ. పొడవు ఉంది. ఈ కొంగును 50 శాతం తామరనార, 50 శాతం పట్టుతో తయారు చేశారు. చీర తయారీకీ రూ. 12 వేలు వరకు ఖర్చు చేశారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్‌కు కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తిరుపతిలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో అగ్గిపెట్టెలో ఇమిడే చీరను ప్రదర్శించే అవకాశం విజయ్‌కుమార్‌కు దక్కింది. 15 రోజులు కష్టపడి చీరను తయారుచేసి, అగ్గిపెట్టెలో అమర్చి తెలుగు మహాసభల్లో ప్రదర్శించి నాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, అప్పటి కేంద్ర మంత్రి, సినీ హీరో చిరంజీవి ప్రశంసలందుకున్నారు. అప్పట్లో విజయ్‌కుమార్ బెంగళూరు వెళ్ళి నేత విషయంలో అనేక కొత్త విషయాలు తెలుసుకుని 40, 42 సైజు పట్టుదారం తీసుకొని సిరిసిల్ల వచ్చిమగ్గంపై 15 రోజులు కష్టపడి అగ్గిపెట్టెలో ఇమిడే చేనేత పట్టుచీరతో పాటు శాలువను కూడా తయారుచేసి ఆ చీరను వేములవాడ రాజరాజేశ్వరీదేవికి, శాలువాను రాజరాజేశ్వరస్వామికి బహూకరించారు. అగ్గిపెట్టెలో పట్టే 60 గ్రాముల బరువున్న నాలుగున్నర మీటర్ల చీరను నేసి తిరుమల వెంకన్నకు సమర్పించి మొక్కు చెల్లించారు. ఆమీదట ఎనిమిది పట్టు శాలువాలు తయారుచేసి అప్పటి ఎమ్మెల్యే కేటీఆర్, ఎం.పి. పొన్నం ప్రభాకర్‌కు బహూకరించి ప్రశంసలందుకున్నారు.



## అగ్గిపెట్టెలో ఇమిడే చీరకు ఆద్యుడు నల్ల పరంధాములు

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణానికి చెందిన వస్త్ర శిల్పి నల్ల పరంధాములు 1987 నుండి చేనేత మగ్గంపై దుస్తులు తయారు చేయడం ప్రారంభించారు. నల్ల పరంధాములు చేనేత పనికి 'కళ' గలిపిన మనిషి! అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీర నేసి, దానిని వేలికి తొడిగే ఉంగరంలోంచి దూర్చి, చరిత్ర సృష్టించిన తెలంగాణ తెలుగు బిడ్డ. సంప్రదాయ వృత్తికి సృజనను జోడించి మూడుదశాబ్దాల కిందటే సిరిసిల్లకు అంతర్జాతీయ ఖ్యాతినార్జించి పెట్టిన అసలు సిసలు చేనేత కార్మిక కళాకారుడు. 'నీకు బంగారమిస్తాం! ఆ మర్మమేంటో చెప్పు' అని అడిగిన విదేశీయులకు 'గంజిమెతుకులైనా తింటాను, కానీ ఈ దేశకళను పరాయోళ్లకు అమ్ముకోలేను' అని తెగేసి చెప్పిన నిఖార్సైన జాతీయవాది పరంధాములు. అప్పట్లోనే ఆయన ఎలాంటి కుట్టు లేకుండా తాను తయారు చేసిన దుస్తులను రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ, ఎన్టీఆర్‌కు బహూకరించారు. 1989లో చేనేత కళతో కుట్టులేని చేతి సంచులు, నేమ్‌ప్లేట్స్, వాల్ క్యాలండర్లు, టేబుల్ క్లాత్ వంటివి తయారు చేశారు. ఈయన అగ్గిపెట్టెలో ఇమిడే చీరను 1990లో తయారుచేసి దేశ ప్రజల దృష్టిని ఆకర్షించారు. అప్పట్లో అది స్త్రీలు ధరించడానికి అనువుగా లేదు. ఆ తరువాత 1994లో పరంధాములు మరో చీరను తయారుచేశారు. ఆమీదట 1995లో ఉంగరంలో దూరిపోయే సన్నటి చీరను తయారుచేసి అందరినీ అబ్బురపరచారు. పరంధాములు చేసిన ప్రయోగాలను వివరిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థులకు ఆరోతరగతి పాఠ్యాంశంగా వీరి జీవిత చరిత్రను పొందుపరచడం గొప్ప విషయం. పరంధాములు పెద్ద అగ్గిపెట్టెలో ఇమిడే చీరనే కాకుండా చిన్న అగ్గిపెట్టెలో అమరే చీరను కూడా తయారుచేశారు. పట్టుచీరలను అందరికీ అందుబాటులోకి తేవాలని 1993లో అందమైన డిజైన్లలో తయారీ దారాలతో త్రివేణి అనే పేరుతో పట్టుచీరను తయారు చేశారు. 2002లో స్వప్న పేరుతో చీరలు తయారుచేసి కేవలం రూ. 220కే అమ్మకాలు చేశారు. చేనేత వస్త్ర ప్రపంచంలో తెలుగుతేజాన్ని వెలిగించాలన్న తపనలో నిరంతరం ప్రయోగాలు చేసే వస్త్ర శాస్త్రవేత్తగా పరంధాములు ప్రశంసలందుకున్నారు. ఒక దశలో పరంధాములు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని బీడీలు చుడుతూ కుటుంబాన్ని పోషించుకున్నారు. ఆయన 55 సంవత్సరాల వయస్సులో 2006 ఆగస్టు 13న గుండెపోటుతో కన్నుమూశారు. పరంధాములుకు ముగ్గురు కుమారులు. పెద్దకుమారుడు జగదీష్, రెండో కుమారుడు విజయ్‌కుమార్, మూడో కుమారుడు శ్రవణ్. కుమార్తె పేరు స్వప్న. అంతటి అద్భుతమైన కళకు జీవితాన్ని ధారపోసిన ఆయనతో పాటే ఈ విద్య అంతరించిపోవడాన్ని చూసి తట్టుకోలేకపోయారు పరంధాములు రెండో కుమారుడు విజయ్‌కుమార్. దారం పోగులు చేనేతకు ఉరితాడుగా మారుతున్న ఈ గడ్డుకాలంలో కూడా తండ్రి కళను బతికి 'బట్ట' కట్టించాలనే గొప్పలక్ష్యంతో విజయ్‌కుమార్ ముందుకు సాగుతున్నారు. అగ్గిపెట్టెలో పట్టే పలు చీరలు, శాలువాలు నేసి, పలువురు నేతలకు బహూకరిస్తూ అబ్బురపరుస్తున్నారు.



కుట్టు లేని లాల్చీ, పైజమా ను విజయకుమార్ తయారు చేయడం విశేషం. 30 గ్రాముల బంగారం, 500 గ్రాముల వెండితో పలు రంగులు మారే పట్టుపోగులను వినియోగించి రంగులుమారే చీరను విజయ్‌కుమార్ తయారుచేసి నూతన ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. దీన్ని సరదాగా ఊసరవెల్లి చీర అని పిలుస్తారు. అయిదు మీటర్ల పొడవున్న సిల్క్ చీరను పదిహేను గ్రాముల బరువుతో మరమగ్గంపై నేశారు. ఈ చీర దబ్బనంతోపాటు ఉంగరంలో కూడా దూరడం విశేషం. అగ్గిపెట్టెలో ఇమిడే నేత చీరను రెండు గ్రాముల బంగారం కలిపి తయారుచేసి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామికి విజయ్‌కుమార్ బహూకరించారు. వారంరోజులపాటు శ్రమించి నేసిన ఈ చీర 5.30 మీటర్ల పొడవు, 40 అంగుళాల వెడల్పు ఉంటుంది. శాలువాపై విజయ్‌కుమార్ నేసిన క్యూఆర్‌కోడ్‌ను ఫోన్‌తో స్కాన్ చేయగానే ప్రధాని మోడీ చేపట్టిన పనులు, పథకాలతోపాటు ఫోటోలు, వీడియోలు ప్రత్యక్షమౌతాయి. దీన్ని చేనేత మగ్గంపై పూర్తిగా పట్టుదారాలు, జరీతో 12 రోజుల్లో తయారు చేశారు. 2మీటర్ల పొడవు, 32 అంగుళాల వెడల్పు తో దీన్ని రూపొందించి అందరి ప్రశంసలందుకున్నారు. పోగుబంధం, ఫోన్ బంధం అనే కాన్సెప్టుతో విజయ్‌కుమార్ ఒక శాలువాను రూపొందిం చారు. ఈ శాలువాపై నేసిన క్యూఆర్ కోడ్‌ను మొబైల్‌తో స్కాన్ చేయగానే తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ప్రముఖ దేవాలయాలు, చారిత్రక కట్టడాలు మనకు కనిపిస్తాయి. కేసీఆర్ హయాంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టుల గొప్పతనాన్ని, యాదాద్రి ఆలయ వైభవాన్ని తెలిపేలా ఈ కోడ్‌ను శాలువాపై తీర్చిదిద్దారు. 15 రోజులు కష్టపడి దీన్ని నేశారు. విజయ్ కుమార్ చేసిన అద్భుతాలకు గాను 2018లో తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్, 2019లో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, హైరేంజ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో విజయ్‌కుమార్ పేరు నమోదైంది. తెలంగాణ ప్రభుత్వం నుండి ఉగాది పురస్కారంతో పాటు వీరు చేనేత కళారత్న బిరుదును కూడా అందుకున్నారు. 220 రంగులతో చీరలు, మూడు కొంగులతో చీరలను తయారు చేసి అందరినీ ఆశ్చర్యచకితుల్ని చేశారు. ఆపరేషన్ సిందూర్ చిత్రంతో కూడిన బంగారు పోగుల శాలువాను విజయ్‌కుమార్ నేయగా చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ ఎంపి రఘునందనరావు, ఎంపి. జి. నగేశ్ ఆ శాలువాతో భారత ప్రధాని నరేంద్రమోడికి సత్కరించారు. రెండు మీటర్ల పొడవు, 32 అంగుళాల వెడల్పు ఉన్న ఈ శాలువాను విజయ్‌కుమార్ 45 రోజులపాటు నేయగా రూ. 46,000 ఖర్చు అయింది. నల్ల విజయ్‌కు మార్ వినూత్న ఆవిష్కరణలు చేస్తూ సిరిసిల్ల బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు కృషిచేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రులు, మంత్రులు, అనేకమంది ప్రముఖుల చేతులమీదుగా సన్మాన, సత్కారాలు, పురస్కారాలు వీరు అందుకున్నారు.



**నూతన ప్రయోగాలతో యెల్డి హరిప్రసాద్ :** చేనేత మగ్గంపై అనేక ప్రయోగాలు చేసి జాతీయస్థాయిలో ప్రశంసలం దుకుంటున్న మరో కుటుంబానికి చెందినవారు యెల్డి హరిప్రసాద్. ఈ ప్రక్రియలో ఆయన సతీమణి రేఖ కూడా ఎంతగానో రాణిస్తున్నారు. సిరిసిల్లకు చెందిన రాజ్యలక్ష్మి, పోశెట్టి దంపతులకు కలిగిన నలుగురు సంతానంలో ఒకరు హరిప్రసాద్. సంతానాన్ని పోషించడానికి మగ్గాన్ని పెడల్ మగ్గంగా తానే తయారు చేసి చీరలు ఉత్పత్తి చేసేవారు. అలా పెడల్ మొగ్గలా పరికరాలు స్వయం గా తయారు చేస్తున్న తండ్రి పోశెట్టిని చూస్తూ హరి ప్రసాద్ చిన్నతనంలోనే చేనేత రంగంలో వాడే పనిముట్లు యంత్రాలను సూక్ష్మంగా తయారు చేస్తూ సిరిసిల్ల నుండి ఢిల్లీ దాకా ఎంతోమం ది ప్రముఖులకు మగ్గాలు, అగ్గిపెట్టెలో ఇమిడిపోయే రాట్నాలు జ్ఞా వ కా లం గా అందించారు. ఈ సూక్ష్మ మరమగ్గాలు చిరంజీవి, బాలకృష్ణ, నారా చంద్రబాబు నాయుడు, వైయస్ రాజ శేఖర్ రెడ్డి, ప్రణబ్‌ముఖర్జీ ఇత్యాది ప్రముఖులకు జ్ఞాపికలుగా అందించారు. ఇలా ఈరంగంలో ఊహతెలిసినప్పటి నుండి పనిచేస్తూ ఎన్నో ప్రయోగాలు చేస్తూ వస్తున్నారు. హరి ప్రసాద్ పదవ తరగతి వరకు చదువుకొని చేనేత రంగంలో 2015 సంవత్సరంలో మొదటగా అగ్గిపెట్టలో ఇమిడి చీరను తయారు చేశారు. దీంతోపాటు ఉంగరంలో దూరే చీరలు తయారుచేసి న్యూజిలాండ్, అమెరికా ఆస్ట్రేలియా దేశాలకు పలుమార్లు పంపించారు. దాంతోపాటు మరింత పల్చగా సూక్ష్మంగా ఆలోచించి దాదాపు మూడు నెలల పాటు కష్టపడి ఏకంగా సూది కన్నులో దూరే చీరను తయారు చేసి అందరిని ఆశ్చర్యప రిచారు. సూది కన్నులో దూరే చీరను చూడడానికి చాలామంది విద్యార్ధులు, ఫ్యాషన్ టెక్నాలజీ కళాశాలకు చెందిన ఎంతోమంది విద్యా ర్థులు వచ్చి చూస్తున్నారు. న్యూజిలాండ్‌కు చెందిన సునీత, విజ యభాస్కర్‌రెడ్డి దంపతుల కోరిక మేరకు రూ.10 వేల ఖర్చుతో అగ్గిపెట్టెలో పట్టేలా కట్టుకునే చీర ను హరిప్రసాద్ నేశారు. ఈ చీర 5.5 మీటర్ల పొడవు, 160 గ్రాముల బరువుతో ఉంది. కట్టుకునేం దుకు వీలుగా నేసిన దబ్బనంలో దూరే చీరను సైతం గ్రాము గోల్డ్ జరీ పట్టు దారాలతోనే నేశారు. దీని బరువు 350 గ్రాములు ఉంది. వీటితోపాటు ప్రముఖుల ముఖ చిత్రాలు చేనేత మగ్గం పై నేస్తున్న హరిప్రసాద్ రంగురాళ్ల తెలంగాణ ముఖచిత్రంలో కేసీఆర్ చిత్రం వచ్చే విధంగా రూపొందిం చి స్వయంగా కేసిఆర్‌కు తానే అందించడం విశేషం. అంతేకాకుండా బతుకమ్మ ప్రతిమ శాలువా పై వచ్చే విధంగా నేసి కేటీఆర్ కు అందించారు. ఇవికాక నేతలో కూడా 2019లో చేనేత మగ్గంపై కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖచిత్రాన్ని నేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నారు. ఇదే ఎన్‌ఐటి నెట్ వరంగల్ కళాశాల వారు హరిప్రసాద్ తయారు చేసిన సూక్ష్మ మగ్గం, చీరకుగాను ప్రశంసా పత్రంతో పాటు నగదు పారితోషికాన్ని అందించారు. గాంధీజీ 150వ జయంతి సందర్భంగా ఎన్ హెచ్ డి సి నోయిడ చేనేత పోటీలో ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

**ఔరా అనిపించిన హరిప్రసాద్ నేసిన అగ్గిపెట్టెలో చీర**

ఎ2020లో అగ్గిపెట్టెలు ఇమిడే చీరను దేశంలోనే మొట్టమొదటిసారిగా రెండు గ్రాముల బంగారం జరీతో ధరించడానికి అనువుగా హరిప్రసాద్ తయారుచేసి అగ్గిపెట్ట చీరకు జీవం పోశారు. అప్పటివరకు బహుమతుల్లాగానే ఈ చీరను అందించేవారు. ఇప్పుడు దాన్ని ధరించి మురిసిపోయేలా హరిప్రసాద్




రూపొందించారు. 2024లో ముంబైలో 71వ ప్రపంచ సుందరి పోటీలలో చెక్ రిపబ్లిక్‌కు చెందిన క్రిస్టినా పిస్కోవ టైటిల్ గెలుచుకున్నారు. ప్రపంచసుందరి టైటిల్‌ను దక్కించుకున్న ఆమె హైదరాబాద్ వచ్చిన సందర్భంలో హరిప్రసాద్ తయారుచేసిన రెండు గ్రాముల బంగారం అగ్గిపెట్టెలో మినీ చీరను ఆ విదేశీ వనితలకు బహూకరించగా ఆమె ధరించి మురిసిపోయారు. 2021లో అదే అగ్గిపెట్టలో ఇమిడే విధంగా షర్ట్, లుంగీ తయారు చేయడం విశేషం. పీతాంబరం చీరను కూడా హరిప్రసాద్ నేశారు. దాదాపు 150 సంవత్సరాల క్రిందట నవాబుల కాలంలో ఈ చీరలు నేసే కళ ఉండేది. దాన్ని పుణికి పుచ్చుకొని 2022లో కనుమరుగైతున్న పట్టుపీతాంబరం

## అత్యంత ఖరీదైన భారతీయ చీరలు

భారతదేశంలోని కొన్ని రకాల చీరలు కారు కంటే ఖరీదైనవి. ధర వింటే ఆశ్చర్యం కలగకమానదు.చీరలు భారతీయ సంప్రదాయం,సంస్కృతిలో ఒక భాగం. చాలా మంది మహిళలు ప్రతి రోజూ చీరలు ధరిస్తుంటారు. నేటి తరం యువతులు ఆధునిక దుస్తులను ఇష్టపడినప్పటికీ పండగ, పర్వదినాలు, ప్రత్యేక సందర్భాలు వస్తే చాలు తప్పనిసరిగా చీర ధరిస్తారు. ఇప్పుడు మార్కెట్ లో చాలా వెరైటీలు అందుబాటులో ఉన్నాయి. నేడు విదేశీ మహిళలు సైతం చీర పట్ల ఆసక్తిని చూపిస్తున్నారు. చీర కట్టుకోవడానికి ఇష్టపడుతున్నారు. కాంచీపురం చీర: తమిళనాడులోని కంచి అనే ప్రాంతంలో కాంచీపురం చీరలు తయారు అవుతాయి. ఈ చీరలు అత్యుత్తమ పట్టు, అద్భుతమైన పనితనానికి ప్రసిద్ధి చెందాయి. కాంచీపురం చీరలకు బంగారం లేదా వెండి దారంతో ఎంబ్రాయిడరీ చేస్తే వీటి ధర లక్షలకు చేరుతుంది. కాంచీపురం పట్టు చీరల ధర రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వంకు ఉంది. కాంచీపురంలో తయారైన వివాహ్ పట్టు చీరను రాజా రవివర్మ పెయింటింగ్స్‌ను బంగారు, వెండి, ప్లాటినం దారాలతో నేశారు. వజ్రాలు, రూబీస్ ఇత్యాదినవరత్నాలతో ఈ చీరను అలంకరించారు. ఇది ప్రపంచంలో అత్యంత ఖరీదైన చీరగా పరిగణిస్తారు. దీని ధర కోట్లల్లోనే ఉంటుంది. ఆ కారణంగా ఈ చీర గిన్నిస్ బుక్ రికార్డును సొంతం చేసుకుంది.

## తెలుగు సినిమాలలో చీర పాటలు



ఈ మధ్య కాలంలో ఆడవారు ధరించే దుస్తులపై అనేక వాద ప్రతివాదాలు జరుగుతున్నాయి. పాశ్చాత్య నాగరికత మోజులో పడి కొందరు మహిళలు ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు దుస్తులు ధరిస్తున్నారు. ఎవరి స్వేచ్ఛ వారిది. ఎవరి ఇష్టాలు వారివి. ఎన్ని రకాల దుస్తులు వచ్చినప్పటికీ శరీరాన్ని కప్పి, భారతీయత ఉట్టిపడేలా చేసే గొప్పతనం చీరను ధరించడంలో ఉందనేది అందరూ అంగీకరిస్తారు. తెలుగు చలనచిత్రాలలో అనేక సందర్భాలలో చీర పాటలు చిత్రీకరించారు. చీర అందాన్ని, ఆ ప్రాముఖ్యతను వర్ణిస్తూ ఎన్నో అద్భుతమైన పాటలు ఉన్నాయి. పాత సినిమాల నుండి నేటి తరం సినిమాల వరకు చీర మీద చాలా పాటలు వచ్చాయి. సూపర్‌స్టార్ కృష్ణ, జయప్రద నటించిన ఊరికి మొనగాడు చిత్రంలో 'ఇదిగో తెల్లచీర, ఇవిగో మల్లెపూలు' అనే పాటను ఒకే గదిలో, ఒక్కరోజులోనే చిత్రీకరించగా అది ప్రజల ప్రశంసలందుకుంది. ఎన్టీఆర్, శ్రీదేవి నటించిన అడవి రాముడు, ప్రభాస్, ఆర్తీ అగర్వాల్ నటించిన అడవి రాముడు రెండు చిత్రాలలో 'ఆరోసుకోబోయి పారేసుకున్నాను, హరీ హరీ హరీ, కోకెత్తుకెళ్ళింది కొండగాలి' పాట, ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం కుమారుడు గౌతమ్, హీరోయిన్ రతి నటించిన 'పల్లకిలో పెళ్ళికూతురు' చిత్రంలో 'చీరలోని గొప్పతనం తెలుసుకో, నీ చీరకట్టి ఆడతనం తెలుసుకో' అనే పాటలో చీర గొప్పతనాన్ని చాటి చెప్పారు. మోహన్, జ్యోతి నటించిన తూర్పువెళ్ళేరైలు చిత్రంలో 'చుట్టూ చెంగావి చీర కట్టాడే చిలకమ్మ' పాటలో రంగురంగుల చీరలను వర్ణ ఉంది. ఎన్టీఆర్, శ్రీదేవి నటించిన బొబ్బిలిపులి చిత్రంలో 'తెల్లా తెల్లని చీరలోన చందామామా, పట్టాపగలే వచ్చినావే చందామామ' పాట, అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీ నటించిన బంగారు బాబు చిత్రంలో 'చెంగావి రంగు చీర కట్టుకున్న చిన్నది' అనే పాట చీర రంగును, అందాన్ని వర్ణించే అతిపెద్ద హిట్. ఎన్టీఆర్, మంజుల నటించిన వాడే వీడు చిత్రంలో 'చీరలేని చిన్నదానా చిగురాకు వన్నెదానా, చిక్కావు నా చేతికి అమ్మదొంగా ఎట్టా నిన్నొదిలేది సామిరంగా' పాట, వెలుగు నీడలు చిత్రంలో 'సరిగంచు చీరగట్టి ' అనే జానపద గేయం, బాలకృష్ణ, విజయశాంతి నటించిన 'జింగు జింగు చీర' పాట, శోభన్‌బాబు, వాణిశ్రీ నటించిన పొగరుబోతు చిత్రంలో 'కట్టుకున్నా అదేచీర, పెట్టుకున్నా అవే పూలు' అనే పాట, సుమన్, భానుప్రియ నటించిన సితార చిత్రంలో 'కిన్నెరసాని వచ్చిందమ్మా వెన్నెల పైటేసి' పాట, రాజేంద్ర ప్రసాద్, దివ్యవాణి నటించిన పెళ్ళిపుస్తకం చిత్రంలో 'సరికొత్త చీర' అనే పాట, ఎన్టీఆర్, శ్రీదేవి నటించిన సర్దార్ పాపారాయుడు చిత్రంలో 'తెల్లచీర, కళ్ళకాటుక, ఎర్రబొట్టు' పాట, బాలకృష్ణ, సౌందర్య నటించిన టాప్‌హీరో చిత్రంలో 'భామా నీ చీర కట్టు చూపులన్నీ కొల్లగొట్టు" పాట, చిరంజీవి, రాధిక నటించిన దొంగమొగుడు చిత్రంలో 'నల్లంచు తెల్లచీర, తల్లోన మల్లెమాల' పాట, ఎన్టీఆర్, జయసుధ నటించి గజదొంగ చిత్రంలో 'ఇంద్రధనస్సు చీరకట్టి' పాట, ప్రభాష్, త్రిష నటించిన వర్షం చిత్రంలో 'లంగా ఓణి నేటితో రద్దైపోనీ, సింగారిన్ని చీరతో ఛిద్రం కానీ' పాట, ఎన్టీఆర్, మంజుల నటించిన మా ఇద్దరి కథ చిత్రంలో 'చిలకపచ్చ చీరకట్టి చేమంది పూలుపెట్టి, షోకుచేసుకొచ్చానురోయ్' పాట, శోభన్‌బాబు, జయప్రద నటించిన దేవత చిత్రంలో 'చీర కట్టింది సింగారం, చెంప పూచింది మందారం' పాట, వెంకటేష్, అంజలా జవేరీ నటించిన దేవీపుత్రుడు చిత్రలో 'తెల్లా తెల్లాని చీర జరుతున్నాది సంధ్యవేళ' పాట, శ్రీరామ్ నిమ్మల, ఐశ్వర్య ఉల్లింగాల నటించిన తురుమ్ ఖాన్లు చిత్రంలో 'నా చీరలోకి సూది మాయమామో' పాట ఇలా చెప్పుకుంటూ పోతే చీర గురించి అనేక పాటలు తెలుగు చలనచిత్రాలలో కనిపిస్తాయి. నాటికీ, నేటికీ, ఏనాటికీ చీర గొప్పదని భారతీయులంతా అంగీకరిస్తారు.

# రోబో కాల్స్ స్పామ్ కాల్స్ యమ డేంజర్.




(డా. ముచ్చుకోట . సురేష్ బాబు, 9989988912)

నిరంతర కనెక్టివిటీ ఉన్న ఈ యుగంలో, అనవసర ఫోన్ కాల్స్ వెల్లువలా వస్తూ విసుగు చిరాకు కలిగించే విషయం మరొకటి లేదు. ఆటోమేటెడ్ డయలర్లు ఉపయోగించి ముందుగా రికార్డ్ చేసిన సందేశాలను పంపే రోబోకాల్‌లు ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులను వేధిస్తూనే ఉన్నాయి. యూ మెయిల్ రోబో కాల్ ఇండెక్స్ ప్రకారం, ఒక్క అమెరికాలోనే 2025లో 52.5 బిలియన్ రోబోకాల్‌లు వచ్చాయి; డిసెంబర్ 2025లోనే దాదాపు 4.1 బిలియన్ కాల్స్ నమోదయ్యాయి. నియంత్రణ చర్యలు ఉన్నప్పటికీ, ఇటీవలి సంవత్సరాలలో ఈ సంఖ్య సంవత్సరానికి 5055 బిలియన్ మధ్య ఉండి, గణనీయంగా తగ్గలేదు. ఈ కాల్స్‌లో కొన్ని న్యాయమైనవే అపాయింట్‌మెంట్ రిమైండర్లు, విమాన రద్దులు, లేదా మందుల రీఫిల్ సమాచారం వంటి సేవలు. కానీ చాలా కాల్స్ అసౌకర్యం కలిగించేవి లేదా మోసపూరితమైనవే. సాధారణ మోసాల్లో నకిలీ ఐఆర్ఎస్ బెదిరింపులు, వాహన వారంటీ ముగిసిందని చెప్పే కాల్స్, అప్పుల నుంచి విముక్తి ఆఫర్లు ఉన్నాయి. చాలా సందర్భాల్లో కాలర్ ఐడీని నకిలీగా (స్పూఫింగ్) చూపించి స్థానిక లేదా నమ్మదగిన నంబర్లలా కనిపించేలా చేస్తారు. అమెరికాలో అన్ని రోబోకాల్‌లు అక్రమం కావు. పాఠశాలల మూసివేతలు, వైద్య రిమైండర్లు వంటి సమాచార కాల్స్, చట్టబద్ధమైన అప్పు వసూలు ప్రయత్నాలు, ఆరోగ్య సేవా సంస్థల నోటిఫికేషన్లు, అలాగే మూడో పక్ష సేవలు ఉపయోగిస్తే కేవలం గత దాతలకు మాత్రమే చేసే దాతృత్వ కాల్స్ వంటి వాటికి అనుమతి ఉంది. అయితే అమ్మకాల (సేల్స్) సంబంధిత రోబోకాల్‌లు ముందస్తు లిఖితపూర్వక సమ్మతి లేకుండా సాధారణంగా నిషేధితమే. ఆ సమ్మతి స్పష్టంగా ఉండాలి; సేవకు షరతుగా కంపెనీలు దాన్ని కోరలేవు. మోసం లేదా మభ్యపెట్టే ఉద్దేశంతో చేసే స్కామ్ రోబోకాల్‌లు ఎక్కడైనా అక్రమమే.

రోబోకాల్‌ల పెరుగుదలకు ప్రధాన కారణం వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రోటోకాల్ సాంకేతికత. ఇది తక్కువ ఖర్చుతో భారీ సంఖ్యలో కాల్స్ చేయడానికి, కాలర్ ఐడీని నకిలీగా చూపించడానికి అవకాశం ఇస్తుంది. కాల్స్ క్లిష్టమైన అంతర్జాతీయ నెట్‌వర్క్‌ల ద్వారా వెళ్లడం వల్ల ట్రేస్ చేయడం కష్టం. కాల్ కంటెంట్‌ను ఉద్దేశ్య విశ్లేషణ కోసం క్యారియర్‌లు చూడలేకపోవడం, ఆసుపత్రుల వంటి చట్టబద్ధ కాల్స్‌ను పొరపాటున బ్లాక్ చేస్తే బాధ్యత ప్రమాదం ఉండటం, కొన్ని సందర్భాల్లో ట్రాఫిక్ వల్ల పరోక్ష లాభం ఉండటం వంటి సవాళ్లు ఉన్నాయి. మోసగాళ్లు కొత్త నంబర్లు, ప్లాట్‌ఫారమ్‌లు, తంత్రాలతో వేగంగా మారిపోతుంటారు. కాలర్ ఐడీ నిజత్వాన్ని నిర్ధారించే స్టిర్ / షేకేన్ వంటి వ్యవస్థలు అమల్లోకి వచ్చాయి; 2025లో మరింత ప్రభావం కోసం, అధిక నమ్మక కాల్స్‌కు ధృవీకరించిన కాలర్ పేర్లు తప్పనిసరి చేయడం వంటి మెరుగుదలలు ప్రతిపాదించబడ్డాయి. స్పూఫింగ్ తగ్గినప్పటికీ, రోబోకాల్‌ల పరిమాణం ఇంకా అధికంగానే ఉంది; పూర్తి పరిష్కారానికి విస్తృత వ్యవస్థాగత మార్పులు అవసరం.

భారతదేశంలో ఈ సమస్య అనవసర వాణిజ్య కమ్యూనికేషన్లు మరియు స్పామ్ కాల్స్ రూపంలో కనిపిస్తుంది. సర్వేలు చెబుతున్న దేమిటంటే, ప్రతి పది మంది భారతీయుల్లో ఆరుగురు రోజుకు కనీసం మూడు స్పామ్ కాల్స్ పొందుతున్నారు; నియంత్రణలు ఉన్నప్పటికీ చాలామంది నిరంతర ప్రమోషనల్ లేదా మోసపూరిత కాల్స్‌తో బాధపడుతున్నారు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ సమస్యను నేషనల్ కస్టమర్ ప్రిఫరెన్స్ రిజిస్టర్, డూ నాట్ డిస్టర్బ్ మరియు టెలికాం కమర్షియల్ కమ్యూనికేషన్స్ కస్టమర్ ప్రిఫరెన్స్ రెగ్యులేషన్స్, 2018 ద్వారా నియంత్రిస్తుంది. 2025లో చేసిన ముఖ్య సవరణలతో ఫిర్యాదు చేసే గడువు 3 నుంచి 7 రోజులకు పెంచడం, నమోదు కాని టెలీమార్కెటర్లపై చర్య తీసుకునే సమయాన్ని 30 నుంచి 5 రోజులకు తగ్గించడం, కఠిన శిక్షలు విధించడం, స్పష్టమైన కాలర్ గుర్తింపును తప్పనిసరి చేయడం జరిగింది. యాప్ ద్వారా వచ్చిన పౌరుల ఫిర్యాదుల ఆధారంగా గత ఏడాదిలో 21 లక్షలకుపైగా మోసపూరిత నంబర్లు, సుమారు ఒక లక్ష సంస్థలను డిస్కనెక్ట్ చేసి బ్లాక్‌లిస్ట్ చేసింది.

సాధారణ అలవాట్లు సాధనాల ద్వారా వినియోగదారుల చేతిలోనే పెద్ద శక్తి ఉంది. నిపుణుల సలహా ప్రకారం, తెలియని నంబర్లకు స్పందించకుండా వాయిస్‌మెయిల్‌కు వెళ్లనివ్వడం మంచిదిఎందుకంటే స్పందిస్తే మీ నంబర్ యాక్టివ్‌గా ఉందని మోసగాళ్లకు సంకేతం వెళ్తుంది. ఒకవేళ స్పందించి అది రికార్డింగ్ లేదా అనుమానాస్పదమని గ్రహిస్తే, వెంటనే కాల్ కట్ చేయాలి; బటన్లు నొక్కడం, “అవును” అని చెప్పడం వంటి వాటిని నివారించాలిమోసగాళ్లు అంగీకారాలను రికార్డ్ చేసి దుర్వినియోగం చేస్తారు. అకౌంట్ వివరాలు, సోషల్ సెక్యూరిటీ నంబర్లు, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని అనవసర కాల్స్‌లో ఎప్పుడూ పంచుకోవద్దు. కాలర్ నిజమా కాదా తెలుసుకోవడానికి, కాల్ కట్ చేసి అధికారిక స్టేట్‌మెంట్లు లేదా వెబ్‌సైట్లలో ఉన్న నంబర్ల ద్వారా సంస్థను స్వయంగా సంప్రదించాలి.

కాల్‌లను బ్లాక్ చేయడానికి మరియు ఫిల్టర్ చేయడానికి ఆండ్రాయిడ్ వినియోగదారులు ఫోన్ యాప్ సెట్టింగ్స్‌లో “ ఫిల్టర్ స్పాం కాల్స్ ”, “ కాలర్ ఐడి స్పామ్ ” ఆప్షన్లను ఆన్ చేయాలి, ఐ ఫోన్ వినియోగదారులు సెట్టింగ్స్ లో సైలెన్స్ అన్ నోన్ కాలర్స్ ఆన్ చేయాలి. డీఎన్డి కోసం 1909కి “స్టార్ట్” అని ఎస్ఎంఎస్ చేయడం, 1909కి కాల్ చేయడం, లేదాట్రాయ్ యాప్ ఉపయోగించి అభిరుచులు సెట్ చేసి వర్గాల వారీగా బ్లాక్ చేయవచ్చు. స్పూఫ్ చేసిన యాక్సెస్‌ను నివారించేందుకు వాయిస్‌మెయిల్‌కు పాస్‌వర్డ్ సెట్ చేయండి. సర్వీస్ ప్రొవైడర్లు మరియు నియంత్రణ సంస్థలు అంతర్జాతీయ సహకారం, అధునాతన ధృవీకరణ వంటి వ్యవస్థాగత పరిష్కారాలపై పని చేస్తున్నప్పటికీ, అత్యంత ప్రభావవంతమైన రక్షణ వ్యక్తిగత అప్రమత్తతే. తెలియని కాల్స్‌ను నిర్లక్ష్యం చేయడం, బ్లాక్ చేయడం, నిరంతరం రిపోర్ట్ చేయడం ద్వారా వ్యక్తులు రోబోకాల్‌ల వరదను గణనీయంగా తగ్గించవచ్చు, దోషులపై చర్యలు తీసుకోవడంలో అధికారులకు సహాయపడవచ్చు. మీ ఫోన్‌ను రోబోకాల్‌లు ముంచెత్తుతున్నాయంటే, మీరు ఒంటరివారు కాదు. సమాజాల్లో అనుభవాలు, చిట్కాలు పంచుకోవడం బలమైన అమలుకు సమూహ ఒత్తిడిని పెంచుతుంది. అప్పటివరకు, ఈ నిరూపిత వ్యూహాలు కొనసాగుతున్న ఈ పోరాటంలో నిజమైన ఉపశమనాన్ని ఇస్తాయి.

# డిజిటల్ ప్రపంచంలో మహిళా భద్రత



నేటి ఆధునిక యుగంలో సాంకేతికత అనేది మానవ జీవితంలో విడదీ-యలేని భాగమైపోయింది. డిజిటల్ విప్లవం మనకు అపారమైన జ్ఞానాన్ని, ఉపాధి అవకాశాలను మరియు ప్రపంచంతో అనుసంధానమయ్యే సౌలభ్యాన్ని అందించింది. అయితే, ఈ నాణేనికి మరోవైపు మహిళల భద్రతకు సంబంధించిన ఆందోళనకరమైన సవాళ్లు పొంచి ఉన్నాయి. ఒకప్పుడు వేధింపులు కేవలం భౌతిక ప్రపంచానికే పరిమితమై ఉండగా, నేడు అవి సైబర్ ప్రపంచంలోకి చొరబడి సరిహద్దులు దాటి విస్తరిస్తున్నాయి. సైబర్ స్టాకింగ్, డీప్ ఫేక్ వంటి కృత్రిమ మేధస్సు ఆధారిత వేధింపులు, ఆన్‌లైన్ ట్రోలింగ్ మరియు వ్యక్తిగత డేటా చౌర్యం వంటివి మహిళల మానసిక ప్రశాంతతను దెబ్బతీస్తున్నాయి. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో భయం నీడన ముడుచుకుపోవడం పరిష్కారం కాదు; సాంకేతికతనే ఆయుధంగా మార్చుకుని, అవగాహనతో ముందడుగు వేయడమే స్ఫూర్తిదాయకమైన మార్గం. మహిళలు డిజిటల్ ప్రపంచంలో కేవలం ప్రేక్షకులుగా కాకుండా, తమ రక్షణను తామే నిర్ధారించుకునే శక్తివంతులుగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సాంకేతికత పట్ల అవగాహన పెంచుకోవడమే మహిళా సాధికారతకు తొలి మెట్టు. మనం వాడే స్మార్ట్‌ఫోన్‌లు, సోషల్ మీడియా అకౌంట్లు మన నియంత్రణలో ఉండాలి. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత చిత్రాలను లేదా సమాచారాన్ని పంచుకునేటప్పుడు గోప్యతా ప్రమాణాలను ( ) క్షుణ్ణంగా పరిశీలించాలి. తెలియని వ్యక్తుల నుండి వచ్చే సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండటం, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకపోవడం వంటి ప్రాథమిక జాగ్రత్తలు మనల్ని పెద్ద ప్రమాదాల నుండి కాపాడతాయి. నేటి కాలంలో డిజిటల్ అక్షరాస్యత అనేది కేవలం చదువుకు సంబంధించింది కాదు, అది ప్రతి మహిళా ధరించాల్సిన ఆత్మరక్షణ కవచం. మన చుట్టూ ఉన్న డిజిటల్ ప్రపంచం ఎంత వేగంగా మారుతుందో, దానికి అనుగుణంగా మనం కూడా మన రక్షణ పద్ధతులను మెరుగుపరుచుకోవాలి. సైబర్ నేరగాళ్లు మన బలహీనతలను కాక, మన అప్రమత్తతను చూసి భయపడేలా మన ప్రవర్తన ఉండాలి.

నిజమైన భద్రత అనేది కేవలం కఠినమైన చట్టాల ద్వారా మాత్రమే రాదు; అది మనలో ఉండే ధైర్యం, ఐక్యత మరియు నిరంతర చైతన్యం వల్ల సాధ్యమవుతుంది. ఆన్‌లైన్‌లో ఎవరైనా వేధింపులకు గురిచేస్తే, సమాజం ఏమనుకుంటుందోనని భయపడి మౌనంగా భరించడం ఆ నేరగాడికి మరింత బలాన్ని ఇస్తుంది. ధైర్యంగా గొంతు విప్పి అన్యాయాన్ని ఎదిరించడం, సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం ద్వారా మనం మనల్ని కాపాడుకోవడమే కాకుండా, మరో మహిళ బాధితురాలిగా మారకుండా చూడవచ్చు. ప్రభుత్వం అందిస్తున్న 112 ఇండియా వంటి అత్యవసర యాప్‌లు మరియు సైబర్ సెల్ సేవలను వినియోగించుకోవడంలో ఎటువంటి సంకోచం చూపకూడదు. మహిళల రక్షణ కోసం రూపొందించబడిన ఈ సాంకేతిక వనరులు మనకు అండగా ఉంటాయని గుర్తించాలి. ఆత్మవిశ్వాసమే మహిళకు అతిపెద్ద అలంకారం, ఆ ఆత్మవిశ్వాసంతోనే డిజిటల్ ప్రపంచంలోని అడ్డంకులను అధిగమించాలి.

చివరగా, సాంకేతికత అనేది ఒక శాపం కాదు, అది మన ఎదుగుదలకు తోడ్పడే ఒక అద్భుతమైన సాధనం. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ఎన్నో అవకాశాలను కల్పిస్తున్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా ఈ అవకాశాలను వదులుకోవడం సరైన నిర్ణయం కాదు. మనం చేసే పోరాటం, మనం ప్రదర్శించే ధైర్యం భావితరాలకు ఒక మార్గదర్శకంగా నిలవాలి. ప్రతి మహిళా తన డిజిటల్ అస్తిత్వాన్ని గౌరవప్రదంగా, గర్వంగా చాటుకోవాలి. సమాజంలో మార్పు అనేది వ్యక్తిగత చైతన్యం నుండే మొదలవుతుంది. డిజిటల్ యుగంలో మహిళా శక్తి అజేయంగా, సురక్షితంగా ఎదగాలని, సాంకేతికత అనేది మనం ఎగిరేందుకు కావాల్సిన రెక్కలలా మారి మనల్ని విజయశిఖరాలకు చేర్చాలని ఆకాంక్షిద్దాం. చైతన్యవంతమైన మహిళే ఈ ఆధునిక ప్రపంచానికి అసలైన స్ఫూర్తి ప్రదాత.

సి. హెచ్.ప్రతాప్
98660 71785

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

సూర్య
www.suryaa.com
ఆదివారం అనుబంధం
25.1.2026




సినిమా ప్రేమికులు ఎక్కువగా ఇష్టపడే జానర్లలో క్రైమ్ థ్రిల్లర్ కూడా ఒకటి. ఆ జానర్లోనే రూపొందిన 'ది రిప్' అనే మూవీ తాజాగా నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది. ఈ చిత్రంలో ఆస్కార్ అవార్డు గెలుచుకున్న దిగ్గజ ద్వయం మాట్ డామన్, బెన్ అఫ్లెక్ నటించారు. మాట్ డామన్ డాన్ దుమార్స్ పాత్రలో, బెన్ అఫ్లెక్ డిటెక్టివ్ సార్జెంట్ జె.డి. బ్రైర్న్ పాత్రలో నటించారు. మరి ఇంతకీ ఈ మూవీ ఎలా ఉందో రివ్యూలో తెలుసుకుందాం పదండి.

**కథ :** కథ ఒక యువతి హత్యతో మొదలవుతుంది. ఈ విషయం గురించి టిప్ అందుకున్న మయామి పోలీసుల బృందం ఒక బిల్డింగ్ పై దాడి చేస్తారు. కానీ అక్కడికి వెళ్ళాక లెక్కపెట్టలేనంత డబ్బు కన్పిస్తుంది. అయితే బయటి వ్యక్తులకు ఈ డబ్బు కట్టల విషయం తెలియడంతో పరిస్థితులు దారుణంగా మారతాయి. మరోవైపు పోలీసుల బృందం ఒకరినొకరు అనుమానించడంతో లోపల పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుంది. మయామి పోలీసు దళంలో నమ్మకం కుప్పకూలిపోతుంది. ఫ్రెండ్స్ కూడా శత్రువులుగా మారతారు. చివరికి ఆ పోలీసులలో ఒకడు దేశద్రోహి అని తెలుస్తుంది. మరి ఆ ద్రోహి ఎవరు ? అన్ని నోట్ల కట్టలు అక్కడికి ఎలా వచ్చి పడ్డాయి ? క్లైమాక్స్ ఏంటి ? అన్నది తెరపై చూడాల్సిందే.

**విశ్లేషణ :** "ది రిప్" మర్డర్ కేసు నుంచి సస్పెన్స్ థ్రిల్లర్ గా మారుతుంది. ఓపెనింగే ఇంటెన్స్ గా ఉండడంతో మొదటి నుంచే ప్రేక్షకులు సీట్లకు అతుక్కుపోయేలా చేయగలిగారు మేకర్స్. స్టోరీని అతికొద్ది మంది చుట్టూ బోర్ కొట్టకుండా తిప్పడం అంటే మామూలు విషయం కాదు. అయితే సినిమా ప్రియులకు క్రైమ్ థ్రిల్లర్ లు రోలర్ కోస్టర్ రైడ్ లాంటివి, కథను, ముఖ్యంగా సస్పెన్స్ ను ఊహించలేము కాబట్టి వాటిని చూడాలని, ఆ కిక్కు కావాలని కోరుకుంటారు. కానీ ముందే ట్విస్టును అంచనా వేయగలిగితే, ఇంక అందులో థ్రిల్ ఏముంటుంది. స్టోరీ ఇంట్రెస్టింగ్ గానే ఉన్నప్పటికీ క్లైమాక్స్ కూడా కత్తిపడేసే విధంగా ఉండాలి. కానీ ఈ సినిమాలో క్లైమాక్స్ నీరసంగా ఉంది. కథ గందరగోళంగా ఉంది. ఈ సినిమా ఒక కీలకమైన మహిళా పాత్ర హత్యతో ప్రారంభమవుతుంది. ఆ తరువాత కథ ముందుకు సాగుతున్న కొద్దీ ఆమెను ఎవరు చంపారనే దానిపై పెద్దగా ఉత్కంఠ ఉండదు. హీరోలలో ఒకరే దోషి అన్నట్టుగా సాగుతుంది స్టోరీ. డాన్, మాట్‌లపై అప్పుడప్పుడూ అనుమానం వచ్చేలా కథను తిప్పినప్పటికీ, హీరోలు మాత్రం ఆ పని చేయరన్న విషయం అందరికీ తెలిసిందే. కాబట్టి విలన్ ఎవరనేది ఈజీగా అర్థం అవుతుంది.

ఈ సినిమాకు మాట్ డామన్, బెన్ అఫ్లెక్ ప్లస్ అయ్యారు. వీరిద్దరూ బ్రో-కోడ్ వైబ్ తో తమ నిజ జీవిత స్నేహాన్ని సినిమాలో స్పష్టంగా చూపించారు. ముఖ్యంగా చివరి సన్నివేశంలో భావోద్వేగానికి గురి చేస్తుంది. ఈ థ్రిల్లర్‌లో ఇద్దరూ ఒకరినొకరు పరీక్షిస్తూనే అవినీతిపరులైన పోలీసులను వేటాడతారు. ఆ సీన్స్ కూడా బాగుంటాయి.

**ప్లస్ పాయింట్స్ :** నటీనటులు, ఫస్టాఫ్

**మైనస్ పాయింట్స్:** కథ, క్లైమాక్స్,

**మొత్తానికి :** ఈ మూవీ మాట్ డామన్, బెన్ అఫ్లెక్ అభిమానులకు వన్ టైమ్ వాచ్.




'గేమ్ ఆఫ్ థ్రోన్స్' ఫ్యాన్స్ కోసం తాజాగా ఓటీటీలోకి ప్రీక్వెల్ వచ్చింది. 'ఏ నైట్ ఆఫ్ ది సెవెన్ కింగ్డమ్స్' అనే టైటిల్ తో రూపొందిన ఈ సిరీస్ జార్జ్ ఆర్. ఆర్. మార్టిన్ రాసిన "డంక్ అండ్ ఎగ్" నవలల ఆధారంగా రూపొందింది. ఈ సిరీస్ 6 ఎపిసోడ్స్‌తో (సీజన్ 1) 2025 డిసెంబర్ లో హెచ్ బిఓలో విడుదలైంది. జనవరి 19న మొదటి ఎపిసోడ్ జియో హాట్ స్టార్ లో రిలీజ్ అయింది.

**కథ :** ఇది 'గేమ్ ఆఫ్ థ్రోన్స్' లాగా భారీ బడ్జెట్ వార్ డ్రామా కాదు. సరదాగా, ఎమోషనల్ గా, హార్ట్ టచింగ్ గా సాగే అడ్వెంచర్ స్టోరీ. 7 అడుగుల ఎత్తున్న సెర్ డంకన్ ది టాల్ (డంక్) అనే సాధారణ నైట్ చుట్టూ కథ తిరుగుతుంది. అతను ఒక చిన్న గ్రామం నుండి వచ్చి, నైట్ అవ్వాలని కల కంటాడు. ఒక రోజు అతను ఎగ్ (ఎగన్) అనే చిన్న అబ్బాయిని కలుస్తాడు. ఈ బాలుడు నిజానికి రాజకుమారుడు ఎగన్ టార్గారియన్. కానీ అతను ఆ విషయాన్ని సీక్రెట్ గా దాచిపెడతాడు. ఇద్దరూ కలిసి వెస్టరోస్ దేశంలో ప్రయాణిస్తూ, టోర్నమెంట్స్‌లో పాల్గొంటూ, చిన్న చిన్న అడ్వెంచర్స్ చేస్తూ జర్నీ చేస్తారు. మరి ఈ జర్నీలో ఏం జరిగింది ? ది టాల్ నైట్ అయ్యాడా ? అనేది తెలుసుకోవాలంటే మిగతా ఎపిసోడ్స్ వచ్చేదాకా ఆగాల్సిందే.

**విశ్లేషణ :** ఇదొక హిస్టారికల్ డ్రామా. మొత్తం ఆరు ఎపిసోడ్లు ఉండగా, ఇప్పటికైతే ఫస్ట్ ఎపిసోడ్ స్ట్రీమింగ్ అవుతోంది. ఇప్పటినుంచి ఇండియాలో ప్రతి సోమవారం ఉదయం 7:30 గంటలకు ఒక్కో ఎపిసోడ్ రిలీజ్ కానుంది. గేమ్ ఆఫ్ థ్రోన్స్ సిరీస్లో జరిగే స్టోరీ కి 100 ఏళ్ల ముందు జరిగే కథ. హౌస్ ఆఫ్ ది డ్రాగన్ సీజన్ 2 లో జరిగే స్టోరీ కి 80 ఏళ్ల తర్వాత జరుగుతుంది. ఇక మొదటి ఎపిసోడ్ లో ఫోకస్ మొత్తం మెయిన్ క్యారెక్టర్ పైనే పెట్టారు. 'గేమ్ ఆఫ్ థ్రోన్స్' లాగా పొలిటికల్ గేమ్స్, యుద్ధాలు, డ్రాగన్స్ కాకుండా ఫ్రెండ్‌షిప్, గౌరవం వంటి అంశాలున్న మనసుకు హత్తుకునే స్టోరీ. డంక్ ఒక సింపుల్, హానెస్ట్, కొంచెం డల్ బట్ మంచి హార్ట్ ఉన్న నైట్. ఎగ్ మాత్రం చాలా స్మార్ట్, చాలా ధైర్యవంతుడు. ఇద్దరి మధ్య ఉన్న అన్నదమ్ముల బంధం ఈ సిరీస్ లో హైలైట్. వెస్టరోస్ లొకేషన్స్, కాస్ట్యూమ్స్, సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉన్నాయి. రొమాన్స్ తక్కువ, హార్ట్ టచింగ్ మూమెంట్స్ ఎక్కువ ఉన్న సిరీస్. గేమ్ ఆఫ్ థ్రోన్స్ లాగా భారీ బడ్జెట్ లేదు కానీ ప్రొడక్షన్ క్వాలిటీ మాత్రం అదిరిపోయింది. 'గేమ్ ఆఫ్ థ్రోన్స్' లాంటి ఎక్స్పీరియన్స్ ను ఎక్స్పెక్ట్ చేస్తే కష్టమే. ఎందుకంటే ఇందులో యాక్షన్ లేదు. డైలాగ్ డ్రైవెన్ స్టోరీ ఎక్కువగా ఉంది. భారీ బ్యాటిల్స్ ఎక్స్పెక్ట్ చేసేవాళ్ళకి ఇది స్లోగా సాగుతున్నట్టు అన్పిస్తుంది. గ్రాఫిక్ వయొలెన్స్ కూడా లేదు కాబట్టి బోరింగ్ గా అన్పించే ఛాన్స్ ఉంది.

ఎపిసోడ్ 1 19 జనవరి, ఎపిసోడ్ 2 26 జనవరి, ఎపిసోడ్ 3 ఫిబ్రవరి 2, ఎపిసోడ్ 4 ఫిబ్రవరి 9, ఎపిసోడ్ 5 ఫిబ్రవరి 16, ఎపిసోడ్ 6 ఫిబ్రవరి 23న రిలీజ్ కానున్నాయి.

**ప్లస్ పాయింట్స్:** యాక్టర్స్, కాస్ట్యూమ్స్, సినిమాటోగ్రఫీ, హార్ట్ టచింగ్ స్టోరీ, హై ప్రొడక్షన్ క్వాలిటీ

మైనస్ పాయింట్స్: యాక్షన్ లేదు, తెలుగు డబ్బింగ్

మొత్తానికి

'గేమ్ ఆఫ్ థ్రోన్స్' రేంజ్ అంచనాలు పెట్టుకుంటే డిసప్పాయింటే.

## అస్సి అందరూ తప్పక చూడాల్సిన సినిమా

సినిమా ట్రైలర్‌లు తరచుగా మొత్తం కథను వెల్లడించే, తారల ప్రచారాలు మన తెరలను ముంచెత్తుతున్న ఈ రోజుల్లో, అస్సి అనే కొత్త చిత్రం పాత తరహా వ్యవహారాలను పక్కకు పెట్టి ఫిబ్రవరి 20న థియేటర్లలో విడుదల కానుంది వ్యూహాత్మక మౌనాన్ని పాటిస్తుంటంతో ప్రేక్షకులలోనూ ఈ చిత్రంపై ఆసక్తి పెరిగిందనే చెప్పాలి. ఈ సినిమా కోసం అందులో నటించే నటీనటుల ప్రకటనలు కానీ కనీసం, దర్శకుడి వివరాలు లేవు సరికదా... అంతకు మించి ఆర్భాటమైన పోస్టర్లు కూడా మనకి కనిపించవు. కానీ మనకు ఇక్కడ కనిపిస్తున్నది కేవలం ఒకేదు ఆ చిత్ర రచయిత గౌరవ్ సోలంకి. ఆయన తో మా సూర్య ప్రతినిధి ఫోన్‌లో సంభాషించినప్పుడు ఈ సినిమాపై అనేక విషయాలు పంచుకున్నారు... అవి మీకోసం... ఆయన మాటల్లోనే....

**మనసులో నిలిచిపోయే కథనం ఇది...**

బోర్డర్ 2 ట్రైలర్‌తో పాటు అస్సి ట్రైలర్ విడుదలైనప్పుడు ఈ చిత్రంపై సర్వత్రా ఆసక్తి కలిగింది. నిజానికి సినిమా అంటే పెద్ద ఎత్తున్న పబ్లిసిటీ అవసరం... చాలా సినిమాలు జనం దృష్టిని ఆకర్షించడానికి గట్టిగా హంగులు చూపిస్తాయి. కానీ మా అస్సి అలాంటివి పరిగణలోనికి తీసుకోకుండా... సినిమా ప్రేక్షకుడు మదిని తాకుతుందన్న నమ్మకంతో విడుదలకు సిద్ధమయ్యాంజ మౌనంగా ఈ సినిమా తన గురించి తనే ప్రేక్షకుల ముందుకు సాగుతుందన్న ధీమా వ్యక్తం చేసారు

సినిమా రచయిత గౌరవ్ సోలంకి ఈ సినిమాకు కథ ఓ ఆత్మ. కోర్టు రూమ్ డ్రామా మరియు పరిశోధనాత్మక థ్రిల్లర్ గా రూపకల్పన జరిగింది. ఒక మహిళపై జరిగిన నేరారోపణ నేపథ్యంలో అనంతర పరిణామాల చుట్టూ తిరుగుతుంది, కానీ ఇది కేవలం న్యాయపరమైన ప్రక్రియల కంటే మరింత లోతుగా ఉంటుందని చెప్పగలను.

గౌరవ్ సోలంకి గురించి

**ప్రధాన పాత్రధారిగా రచయిత**

అస్సి చిత్ర రచయిత గౌరవ్ సోలంకి ఈ చిత్రానికి ఆయువు పట్టుగా చెప్పాలి. రాజస్థాన్‌లోని ఒక చిన్న పట్టణంలో ఇంజనీరింగ్ ఉద్యోగాన్ని వదిలి పెట్టి రంగంలోకి దిగారాయన. రచయిత గా తనకంటూ ప్రత్యేక గుర్తింపుతోనే సినీరంగంలో ముందుకు సాగాలనే ధృఢ సంకల్పంతో సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టిన గౌరవ్ సోలంకి , ఈ చిత్రానికి తెరవెనుక ప్రధాన పాత్ర ధారి అని చెప్పకతప్పదు. ఇక్కడ సాంప్రదాయ స్టార్‌డమ్ కంటే కంటెంట్ మరియు సృష్టికర్త చివరకు కేంద్ర స్థానాన్ని పొందుతున్న నేపథ్యంలో గౌరవ్ తన మార్కు చూపించే ప్రక్రియకు నాంది పలికారు. ఉత్తర రాజస్థాన్‌లోని ధూళి నిండిన వీధుల నుండి ముంబై నడిబొడ్డుకు చేసిన ప్రయాణం తన స్క్రిప్ట్‌లలోని అత్యంత సహజమైన వాతావరణంతో పాటు వాస్తవిక సమాజాన్ని చూపించేలా కథల సృష్టించగల నేర్పు ఆతని సొంతమైంది. ప్రామాణికమైన, అనుభవపూర్వకమైన జీవితాలను తెరపైకి తీసుకువచ్చే లా చూడగలిగితే ఆ కంటెంట్ సృష్టికర్తలదే బాలీవుడ్ భవిష్యత్తు అని నమ్ముతానని అన్నారాయన.

**ముగింపు తర్వాత ప్రారంభమయ్యే సినిమా**

సోలంకి అస్సిని ముగింపు తర్వాత ప్రారంభమయ్యే సినిమాగా వర్ణించారు. తెరపై క్రెడిట్స్ ప్రదర్శితమవుతున్నప్పటికీ, అది లేవనెత్తే ప్రశ్నలు ప్రేక్షకులు థియేటర్ నుండి బయటకు వచ్చిన చాలా కాలం తర్వాత కూడా వారి మనసులో నిలిచిపోతాయి. దీనిని తప్పక చూడాల్సిన చిత్రం అని పిలుస్తున్నారు, ప్రత్యేకంగా జెన్ జెడ్ తరం కోసం రూపొందించబడిందిఈ తరం వ్యవస్థను ప్రశ్నించడానికి మరియు జవాబుదారీతనం డిమాండ్ చేయడానికి భయపడదు.

**తెర దాటి**

ఈ చిత్రం కేవలం వినోదం కంటే ఎక్కువ లక్ష్యంతో ఉంది; ఇది సమాజానికి పట్టిన అద్దం. ఇది కొన్ని నేరాల చుట్టూ ఉన్న సామూహిక మౌనాన్ని మరియు అవి కొనసాగడానికి అనుమతించే మనస్తత్వాన్ని సవాలు చేస్తుంది. నటీనటుల గుర్తింపులను రహస్యంగా ఉంచడం ద్వారా, నిర్మాతలు ప్రేక్షకులు సందేశం ఇచ్చే వ్యక్తిపై కాకుండా సందేశంపైనే




దృష్టి పెట్టేలా చూస్తున్నారు.ఫిబ్రవరి 20వ తేదీ సమీపిస్తున్న తరుణంలో, సినీ పరిశ్రమ ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోంది. కేవలం కథాబలం మరియు భావనలోని ఆసక్తి ఆధారంగా ఒక సినిమా విజయం సాధించగలదా? అస్సి చుట్టూ నెలకొన్న ప్రచారం చూస్తుంటే, దీనికి సమాధానం ఖచ్చితంగా అవుననే చెప్పాలి.

**సంగీతం మౌనానికి శబ్దం**

'అస్సి'లో నేపథ్య సంగీతం కూడా కథకు సమానమైన పాత్ర పోషిస్తుందని సమాచారం. భారీ పాటలు లేదా కమర్షియల్ ట్యూన్స్ కాకుండా, సన్నివేశాల భావోద్వేగాలను బలపరిచే మినిమలిస్టిక్ స్కోర్‌ను వినియోగించినట్లు తెలుస్తోంది. కొన్ని కీలక ఘట్టాల్లో మౌనమే సంగీతంగా మారి, ప్రేక్షకుడిని మరింత లోతుగా కథలోకి లాగుతుందట.



# ద్వాదశరాశి ఫలములు (వార ఫలాలు)

## 25.1.2026 నుంచి 31.1.2026 వరకు

సూర్య
www.suryaa.com
25.1.2026

**గమనిక: గోచారఫలాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు**

### మేషరాశి

అశ్విని 1,2,3,4 పాదములు - భరణి 1,2,3,4 పాదములు

ఉత్సాహంతో, చురుకుగా వ్యక్తిగత అభివృద్ధి కొరకు నూతన ఆలోచనలు చేస్తారు. ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉంటాయి. ఖర్చులు కూడా అధికం. కుటుంబంలోని వ్యక్తులకి వృత్తిపరంగా నూతనఅవకాశాలు. దూర ప్రయాణాలకు అవకాశం. ఉన్నత స్థాయిలో ఉన్న పెద్దల సహకారం బాగుంటుంది. విద్యార్థులు అధిక శ్రమతో మంచి ఫలితాలు సాధించగలరు. కమ్యూనికేషన్ బాగుంటుంది, వ్రాత నైపుణ్యాలని పెంచుకుంటారు. ఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేసే వారికి మంచి గురువు లభ్యం. తల్లి యొక్క ఆరోగ్యం అనుకూలం. స్థిరాస్తులు, నూతన వాహనాలు, గృహ సంబంధ అంశాల కొరకు ఖర్చులు అధికంగా ఉంటాయి. మరిన్ని మంచి ఫలితాలు కొరకు ఇష్ట దేవతా ప్రార్థన మంచిది

### వృషభరాశి

కృతిక 2,3,4 పాదములు - రోహిణి 1,2,3,4

శ్రమ ఒత్తిడి అధికంగా ఉంటుంది. నిద్రలేమిని అధిగమించాలి. దగ్గర ప్రయాణాలకు అవకాశం, తండ్రి ఆరోగ్యము శ్రద్ధ తీసుకుంటారు. భాగస్వామ్య వ్యవహారాలలో జాగ్రత్తలు అవసరం. ఆత్మీయులైన వ్యక్తుల కొరకు ధనాన్ని ఖర్చు చేస్తారు. వ్యక్తిగత శ్రద్ధ, కొత్త నిర్ణయాలు, స్నేహితుల సహకారం, విదేశీ విద్య, వ్యవహారాల కొరకు చక్కని ఆలోచనలు. కమ్యూనికేషన్ విషయంలో జాగ్రత్తలు అవసరం. దూరప్రదేశాలలో దీర్ఘకాలిక పెట్టుబడుల కొరకు ప్రణాళికలు. పట్టుదల ఉపయోగించి శక్తి సామర్థ్యాలతో అనుకున్న పనులు పూర్తి చేస్తారు, తోబుట్టువుల సహకారం అనుకూలం. కుటుంబ సమావేశాలలో పాల్గొంటారు. మరిన్ని మంచి ఫలితాల కొరకు సూర్యనారాయణ స్వామి ఆరాధన మంచిది.

### మిథునరాశి

మృగశిర 3,4 పాదములు - ఆరుద్ర 1,2,3,4 పాదములు

ఆర్థిక విషయాలు, కుటుంబ వ్యవహారాలు అనుకూలం, ఎదురుచూస్తున్న వర్తమానాలు అందుకుంటారు, ప్రత్యర్థుల మీద విజయం సాధిస్తారు. భూసంబంధ విషయాలు అనుకూలం, వారత్వ ఆస్తుల అంశాలు ఆలోచనలు, పూర్వ బాకీలు వసూలు. చిన్న నాటి మిత్రులను కలుస్తారు. వృత్తిపరమైన విషయాలలో అధిక శ్రమ, అనవసర చికాకులు, ప్రశాంతత తక్కువగా ఉంటుంది, ఆకస్మిక దూర ప్రయాణాలకు అవకాశం. యోగ మెడిటేషన్ మంచిది. సంతానం అభివృద్ధి కొరకు ఖర్చులు అధికం. ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. కొత్త వృత్తి కొరకు ప్రయత్నాలు చేసారు. ఆర్థిక సంబంధ నిర్ణయాలలో కుటుంబ ములోని వ్యక్తులతోచర్చలు. పలుకుబడి కలిగిన ఉన్నతస్థాయి వ్యక్తుల, తోబుట్టువుల సహకారం సామాన్యం.

### కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము - పుష్యమి 1,2,3,4 పాదములు

వ్యక్తిగతంగా వృత్తిపరమైన అంశాలలో, సంతాన సంబంధ అభివృద్ధి విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. వృత్తిలో నూతన మార్పులు, అవకాశాలు. ఆర్థిక విషయాలలో ఆలస్యమైనా ఎదుగుదల కనబడుతుంది. ఆగిపోయిన పనులను పూర్తి చేస్తారు. ఉన్నత విద్య ప్రయత్నాలు ముందుకు కదులుతాయి. ఆధ్యాత్మిక ఆలోచన,ఖర్చులు ఆనందా న్ని స్తాయి. దూర ప్రయాణాలకు అవకాశం, అందులో జాగ్రత్తల వసరం. నూతన వాహనాలు కొనుగోలు కొరకు ప్రయత్నాలు. ఆరోగ్య విషయంలో శ్రద్ధ, ఖర్చు లు. నూతన అవకాశాలు సద్వినియోగపరుచుకునే దిశ గా కొత్త ఆలోచనలు చేస్తారు. నూతన వ్యక్తుల స్నేహ సంబంధాలు విషయాల్లో ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటారు

### సింహరాశి

మఖ 1,2,3,4 పాదములు - పుబ్బ 1,2,3,4

పెద్దల ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. ఉన్నత విద్య ,దూర ప్రయాణాలు కొరకు ఖర్చులు అధికం, విద్యార్థులు ప్రత్యర్థుల మీద విజయాన్ని సాధించడానికి అధికంగా శ్రమ పడతారు. పుణ్య బలాన్ని పెంచుకుంటూ భాగస్వామ్య వ్యవహారాలలో, అసంతృప్తిని అధిగమించాలి. అధికశ్రమతో వృత్తిపరమైన విషయాలలో అవకాశాలు లభ్యమైనా, వాటిని సద్వినియోగ పరుచుకునేందుకు చేసే ప్రయత్నాలలో పై అధికారులతో ముఖ్యంగా స్త్రీలతో వినయముతో వ్యవహరించాలి. ఆర్థిక విషయాలు, ఎదురు చూస్తున్న అంశాలు, సంతాన అభివృద్ధి అనుకూలంగా ఉంటాయి. విందు వినోదాలలో పాల్గొంటారు. ఆత్మీయ వ్యక్తుల కొరకు ధనాన్ని ఖర్చు చేస్తారు. మంచిఫలితాలకై దత్తాత్రేయ ఆరాధన మేలు.

### కన్యారాశి

ఉత్తర 2,3,4 పాదములు - హస్త 1,2,3,4 పాదములు

ముఖ్యమైన కార్యక్రమాల్లో ఆలస్యాలు ఆటంకాలు కొంత చికాకుని కలిగిస్తాయి. స్నేహ సంబంధాలు, ప్రయాణాల విషయంలో తగిన జాగ్రత్తలు అవసరం. కుటుంబ సభ్యుల ఆరోగ్య, మరియు వ్యక్తిగత, ఆర్థిక విషయాలలో శ్రద్ధ తీసుకుంటారు. విద్యార్థులు విద్యాసంబంధ అంశాలపై తగిన కృషితో, శ్రద్ధతో ముందుకువెళ్లాలి. నిరుద్యోగులకు శ్రమతో నూతన అవకాశాలు. భాగస్వామ్య వ్యవహారాలలో అసంతృప్తిని అధిగమించాలి. ఆలోచనలలో ఆలస్యాలు, సమయానికి వెంటనే స్ఫురించక పోవడం వల్ల, అవకాశాలని సద్వినియోగ పరచుకోవడంలో ఇబ్బందులు. వృత్తిపరమైన ఎదుగుదల ఆశాజనకంగా ఉంటుంది చివరిలో ఎదురుచూస్తున్న ప్రశాంతతనిస్తాయి.

### తులారాశి

చిత్త 3,4 పాదములు - స్వాతి 1,2,3,4 పాదములు

సాంఘిక సంబంధాలు, నూతన వ్యక్తులతో పరిచయాలు, సంఘంలో గుర్తింపు గౌరవం మొదలైన విషయాలలో జాగ్రత్తగా దృష్టి సారిస్తారు. వృత్తి, వ్యాపార వ్యవహారాలు, ఆర్థిక అంశాలుకి సంబంధించిన అంశాలలో జీవిత భాగస్వామితో కలిపినిర్ణయాలు తీసుకునేటప్పుడు ఘర్షణతో కూడిన నిర్ణయాలని అధిగమించాలి. కుటుంబ వ్యవహారాలలో ఒత్తిడి అధికంగా ఉంటుంది. వ్యక్తిగత ఆరోగ్య, ఆహార విషయంలో తగిన శ్రద్ధ అవసరం. వృత్తిపరంగా ఇబ్బంది పెట్టే వ్యక్తులు ఎదురైనప్పటికీ సమయస్ఫూర్తిగా, విమర్శలను సైతం అధిగమించ గలుగుతారు. ఆధ్యాత్మిక ఆలోచనలు, ప్రయాణాలు, పెద్దల యొక్క ఆశీస్సులు లభిస్తాయి. వృత్తిపరమైన విషయాలలో సమస్యల్ని అధిగమించడానికి పలుకుబడి వ్యక్తుల సహకారాని పొందగలరు

### వృశ్చిక రాశి

విశాఖ 4వ పాదము - అనురాధ 1,2,3,4

ప్రత్యర్థుల మీద విజయాన్ని సాధిస్తారు. ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది. వ్యవసాయ, భూ అంశాలలో బంధువులతో కమ్యూనికేషన్ విషయంలో తగిన జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. వృత్తిపరమైన విషయాలలో ఉన్నత స్థాయి వ్యక్తులు సహకారంతో మంచి అవకాశాలు. సాంఘిక సంబంధాలు అనుకూలంగా ఉంటాయి, నూతన మైత్రి బంధాలను పెంపొందించుకుంటారు. జీవిత భాగస్వామితో అనుకూల వాతావరణం. దూర ప్రయాణాలకు అవకాశాల అధికం. సంతాన అభివృద్ధి విషయంలో, ఆర్థిక, పెట్టుబడుల విషయంలో మంచి నిర్ణయాలు తీసుకుంటారు. పరిశోధన చేసే విద్యార్థులకు నూతన అవకాశాలు. చివరిలో ముఖ్యమైన పనులలో ఆలస్యాలు ఆటంకాలు చికాకును కలిగిస్తాయి.

### ధనస్సు రాశి

మూలా 1,2,3,4 పాదములు - పూర్వాషాఢ 1,2,3,4 పాదములు - ఉత్తరాషాఢ 1వ

సంతాన వర్గం అభివృద్ధి, విందు వినోదాలు విషయంలో, దీర్ఘకాలికి పెట్టుబడుల కొరకు ధనాన్ని అధికంగా ఖర్చు చేస్తారు. ఉద్వేగాలతో కూడిన ఆలోచనలను అధిగమించాలి. కోపాన్ని నియంత్రించుకోవాలి. సంతానానికి సంబంధించి విదేశీ వ్యవహారాలు, ఉన్నత విద్య విషయంలో రుణముల విషయంలోనూ ఆత్మీయైన వ్యక్తులను సంప్రదించి ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటారు. విద్యార్థులు అధిక శ్రమతో ప్రత్యర్థుల మీద విజయం సాధించడానికి పోటీ పరీక్షల కొరకు ప్రయత్నాలు చేస్తారు. ఆరోగ్య, ఆహార, విశ్రాంతి విషయంలో శ్రద్ధ అవసరం. నిర్లక్ష్యం తగదు. సాంఘిక సంబంధాలు అనుకూలంగా ఉంటాయి, వ్యక్తిగత గౌరవం పెరుగుతుంది. శ్రమకి తగిన ప్రతిఫలాన్ని పొందగలరు.

### మకరరాశి

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు - శ్రవణం 1,2,3,4 పాదములు

గృహ వాహన సౌఖ్యం ఉంటుంది. తల్లి గారి ఆరోగ్యం, కుటుంబ వ్యక్తుల సహకారం కొంత అనుకూలం. విద్యార్థులకు విద్యాపరంగా అభివృద్ధి. నూతన విషయాలు నేర్చుకుంటారు. అయినప్పటికీ పఠన, వ్రాత నైపుణ్యాలని పెంపొందించుకోవాలి, పరీక్ష వ్రాసేటప్పుడు వారి కొరకు పెద్దవారు జ్ఞాపకశక్తి విషయంలో శ్రీహైగ్రీవాయ నమః శ్లోకం పఠన మేలు. వాహనాలు నడిపేటప్పుడు తగిన శ్రద్ధ అవసరం. ప్రత్యర్థులు ఇబ్బందిపెట్టె ప్రయత్నం చేసినప్పటికీ మీ కృషిశీలతతో అధిగమించ గలుగుతారు. బంధువర్గంతో చర్చలు జరిపేటప్పుడు వినయం అవసరం. సాంఘిక సంబంధాలు మైత్రి బంధాలు అనుకూలంగా ఉంటాయి, జీవిత భాగస్వామికి అభివృద్ధి,

### కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు - శతభిషం 1,2,3,4

సంపూర్ణ శక్తి సామర్థ్యాలు ఉపయోగించి శ్రమతో అనుకున్న సమయంలో అనుకున్న పని పూర్తి చేయగలుగుతారు. మిత్రులు, తోబుట్టువుల సహకారం సామాన్యం. వృత్తిపరమైన విషయాలలో అనవసరమైన గాసిప్స్ కి దూరంగా ఉండాలి. శ్రమ అధికం, నిద్రలేమి, సమయానికి ఆహార స్వీకరణ అవసరం. ఉన్నత స్థాయి వ్యక్తులతో వృత్తిపరమైన అంశాలలో అభివృద్ధి కొరకు ప్రయత్నాలు చేస్తారు. వ్యాపార అంశాలలో కృషి అధికం. నూతన గృహ,వాహన మార్పుల కొరకు ఆర్థిక విషయాలలో తల్లితండ్రులతో చర్చిస్తారు. దీర్ఘకాలిక పెట్టుబడులు, స్థిరాస్తులు మొదలైన విషయాలలో చర్చలు మిశ్రమ ఫలితాలు. మాటల వల్ల అపార్థాలకు అవకాశం ఇవ్వరాదు. సంతానం అభివృద్ధి. ఆలోచనలు అనుకూలం.

### మీన రాశి

పూర్వాభాద్ర 4వ పాదము - ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు - రేవతి

ఆర్థిక అంశాలు , కుటుంబ విషయాలు అనుకూలంగా ఉంటాయి. మాట విలువ పెరుగుతుంది, మంచి నిర్ణయాలు. తండ్రి పెద్దల సహకారం అనుకూలంగా ఉంటుంది. వ్యవసాయ భూమి, గృహముల పై ఆదాయాన్ని అందుకుంటారు. ఉన్నత స్థాయి వ్యక్తులు, రాజకీయంగా పలుకుబడి కలిగిన వ్యక్తులు సహకారంతో అనుకున్న పనులు సాధించు కోగలుగుతారు. ప్రయాణాలలో అనవసరమైన ఖర్చుల విషయంలో తగిన జాగ్రత్తలు అవసరం, ఆరోగ్యం మీద శ్రద్ధ. ముఖ్యమైన పనులలో ఆలస్యాలు. సమయస్ఫూర్తిగా నిర్ణయాలు తీసుకుంటారు. భాగస్వామ్య వ్యవహారాలు అనుకూలం. జీవిత భాగస్వామికి అభివృద్ధి. కమ్యూనికేషన్ అనుకూలంగా ఉంటుంది. విద్యార్థులకు అనుకూలం.

నిర్వాహణ : స్వర్ణ కంకణ సన్మానిత, జ్యోతిష చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద

**డా. ఈడుప్పుగంటి పద్మజారాణి**

ఎమ్మెస్సీ (గణితం), ఎం.ఏ( జ్యోతిషం గోల్డ్‌మెడల్), ఎం.ఏ (ఫలిత జ్యోతిషం), పిజిడిప్లమో (జ్యోతిర్వైద్యం-గోల్డ్‌మెడల్), పిజిడిప్లమో (ఇంజనీరింగ్ వాస్తు), పిహెచ్.డి (జ్యోతిషం-గోల్డ్‌మెడల్)

9849250852 - 7506976164 - [illegible] (అపాయింట్ మెంట్ ద్వారానే సంప్రదించవలెను)



సూర్య
www.suryaa.com
25.1.2026
ఆదివారం అనుబంధం



శివిష్ఠ కోన